Published from Ananthapuramu

RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకే బంగారుపాళ్యం వచ్చా?

అనంతపురము ANANTHAPURAMU

| సంపుటి:02 | సంచిక:283 | గురువారం | జులై 10, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 3/- |
|---|---|---|---|---|---|---|
| Vol.No.02 | Issue No.283 | Thursday | 10 July 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# మేడమ్.. మేడమే..

# సారు సారె...

మేడ కట్టుకోవాలంటే మెడలు వంచాల్సిందేనట...
అంతస్తు ..అంతస్తుకు అక్షరాల లచ్చలు ఇవ్వాల్సిందే నట..
వీరు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లేనా...లేక...?
కప్పం కట్టాల్సింది కార్పొరేషన్ కా...కాగి తాలు చూసే వారికా...
వీరి కొంపలకోసం ఇంకెన్ని కొంపలు కట్టిస్తారో...
వీరి అక్రమాల కోసం ఎన్ని అక్రమాలైనా చేస్తారా..
వీరుండేది అక్రమాలు సక్రమాలు చేయడానికా...
మరిన్ని అక్రమాలు చేయడానికా...
వీరి అక్రమాలకు అండ దండ సిటీ ప్లానర్ ఉన్నాడా...
ప్రతి కట్టడం వెనుక కమిషనర్ కు కూడాను...?
ఇదేనా కూటమి ప్రభుత్వ విధానం...
పశ్చిమ లోనే ఎందుకింత అరాచకం...
సుజనా చౌదరి చూడడం లేదని చులకనగా ఉన్నారా...











కూటమి లోనే ఇంత అవినీతి జరుగుతుంటే...
కార్పొరేషన్ పూర్తిగా అవినీతి కంపు లో కూరుకు పోతుందా...
ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే వారేలేరా...?





(రామమోహన్ రెడ్డి)

"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోని
మారదు లోకం మారదు కాలం
గాలి వాటు గమనానికి కాలి బాట దేనికి
గొర్రెదాటు మందకి మీ జ్ఞానబోధ దేనికి
యే చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠం
యే క్షణాన మార్చుకుంది జిత్తుల మార్గం
రామబాణమార్పిందా రావణ కాష్ఠం
కృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రం
పాత రాతి గుహలు పాల రాతి గృహాలయినా
అడవి నీతి మారిందా ఎన్ని యుగాలయినా

వేట అదే వేటు అదే నాటి కథే అంతానట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతాబలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండాశతాబ్ధాలు చదవలేదా ఈ అరణ్య కాండనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోనిమారదు లోకం మారదు కాలం" అని సిరివెన్నెల సీతారామశాస్త్రి ఎందుకు రాసాడో గాని నిజంగా స్వతంత్ర భారతావనిలో ఇంకనూ పరాయి పాలకుల కంటే హీనంగా నేటి అధికార యంత్రాంగం దోచుకు తినడానికి సిద్ధపడుతూనే ఉన్నారంటే ఎవరిని అడగా లి.. ఎవరిని నిగ్గదీసి కడగాలన్న ఆలోచన మొదలవు తుంది. ప్రజలు తమ రక్త మాంసాలను కరిగించి పన్నుల రూపంలో చెల్లిస్తున్న రూపాయిలను జీతాలు తీసుకుంటూ తమ సిరా చుక్క కోసం రక్తపు చుక్కలను సైతం వదలని విదంగా అనుమతులు అన్న అక్షరా నికి అక్షరాల లక్షలు కావాలని అడగడం ఇవ్వకపోతే అడ్డంకులు సృష్టించడం ఇస్తే ఏ ఆటం కాలు లేకుండా అక్రమ నిర్మాణాలు చేసుకునేలా దగ్గరుండి అనుమ తులు మంజూరు చేసి అతిపెద్ద నీతి మాలిన మాటలు మాట్లాడుతూ మాయలో ముంచడం ఈ మున్సిపల్ అధికారులకే చెల్లుతుందని చెప్పక తప్పడం లేదు. రాష్ట్రంలో పేరు గాంచిన అతి పెద్ద కార్పొరేషన్ లో రెండవది ఆయిన బెజవాడ కార్పొరేషన్ లోని పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపూ లేకుండా పోతుందని

మిగతా 2లో

## పిఐబీ డైరెక్టర్‌గా పి. రత్నాకర్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
విజయవాడలోని పత్రిక సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా పి రత్నాకర్ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మరియు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్‌జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన రత్నాకర్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు విజయవాడలోని సిబిసి ప్రాంతీయ కార్యాలయంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ క్షేత్ర ప్రచార విభాగాలు మరియు వార్తా విభాగాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. తన సర్వీసులో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగం, హైదరాబాద్ పిఐబి మరియు కడపలో ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టరేట్ అధిపతిగా కూడా పనిచేశారు.రాష్ట్రంలోని పిఆర్‌జిఐకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, క్షేత్ర ప్రచార కార్యకలాపాలు మరియు ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని రత్నాకర్ తెలియజేశారు .




## కూలిన మహిసాగర్ నది వంతెన

తప్పిన పెను ప్రమాదం
నదిలో పడ్డ ఐదు వాహనాలు..8 మంది మృతి
వేలాడు తున్న ఒక ట్యాంకర్ వంతెన విరిగిన భాగం
దర్యాప్తుకు ఆదేశించిన ముఖ్యమంత్రి
సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు

గుజరాత్:గుజరాత్‌లోని వడోదర జిల్లాలో బుధవారం ఉదయం మహిసాగర్ నదిపై ఉన్న 40 ఏళ్ల నాటి గంభీర వంతెన అకస్మాత్తుగా కూలిపోవడంతో విషాదకరమైన సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో 5 వాహనాలు నదిలో పడి మునిగిపోగా 8 మంది మృతి చెందగా, అనేక మందిని రక్షించారు. ఈ ప్రమాదం వడోదర మరియు ఆనంద్ జిల్లాలను కలిపే ఈ ముఖ్యమైన మార్గాన్ని జరిగిన ఈ ప్రమాదంతో పూర్తిగా మూసివేసింది.ఉదయం 7:30 గంటల ప్రాంతంలో గంభీర వంతెనలోని ఒక భాగం అకస్మాత్తుగా కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో, రెండు ట్రక్కులు, ఒక ఎకో వ్యాన్, ఒక పికప్ వ్యాన్ మరియు ఒక ఆటో-రిక్షా నదిలో పడిపోయాయి. రెండు ట్రక్కులు పూర్తిగా నదిలో మునిగిపోయాయి, ఒక ట్యాంకర్ వంతెన విరిగిన భాగంలో వేలాడుతూ ఉంది.

మిగతా 2లో



## మంత్రులకు చంద్రబాబు వార్నింగ్

మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
విపక్షాల తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశం
పనితీరు బాగోకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తానని స్పష్టీకరణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవు లు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టడంలో విఫలమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రులు అన్ని విషయాలపై సకాలంలో స్పందించాలని గట్టిగా సూచించారు.

మిగతా 2లో

## రాజన్ రంగులన్నీ చూసేసాడు..

రాదురా..ఇది కుదరదు రా అనుకున్నాడు...
అక్కడ తంతే ఇక్కడ పడిపోయింది...
ఇక్కడ శ్రీకాకుళం చిన్నోడు-1ను చితికి పంపింది...
రంగురాల్లోడిని రోడ్డున పడేసింది...
బుల్లెట్ ఎక్కి పుండుపుట్టినోడిని కేసుల పాలు చేసింది...
అక్కా అంటూ వెన్ను పోటు పొడిచింది...
అందుకు చిత్తు చిత్తుగా తన్నులు తిన్నది...
రాగం..అనురాగం అంటూ అబ్బాయి గబ్బు పట్టించింది..
టిల్లు నీతో అంతా త్రిల్లే గా అన్నది...
తిరగని చోటు చెరగని చెలిమి అన్నది...
మామయ్య అంటూ మత్తులో దింపి చిత్తు చేసింది...
షాఫింగ్ ల పేరుతో వాడికి చిల్లులు పడేలా చేసింది...
నువ్వే నా ప్రపంచం...నువ్వే నా లోకమని నాకించేసింది...
రాజా సినిమా లో వెంకటేష్ ను పట్టింది...
చివరికి వాడి జేబుకు చిల్లులు వేసి చితికి పోయేలా చేసింది..
దీని చిత్రాలు తెలియక చిత్రాలు తీయాలని ఒకడు...
తెనాలి హైదరాబాద్ వయా గొల్లపూడి పోయే..
చివరికి గోతిలో పడ్డానని గొంతు చించుకు ఆరిచినా...
బాలాజీకి బందరు లడ్డు చూపించేసి...
బందరు బాబుకి బురిడీ కొట్టించగా...
టిల్లుకి తెలియకుండా ఎన్నో సార్లు తల్లి కాబోయి...
కృష్ణా నది ఒక్కటే దిక్కని డాడీ తో చెప్పించి..
అమ్మ కోరిక కోసం అరడజను అల్లుళ్ల ను మార్చి...
ఉన్న అల్లుడిని ఊర్ల పాలు చేసి...
ఊరంతా అల్లుళ్ళ కోసం ఊగిసలాడుతూ...
ఊటికిపోతామంటే లూటీ చేస్తుందని ఉన్నా...
తండ్రి ఉన్నా తండ్రులేందరో తెలియక ...
ఇదేనా తల్లంటూ తల్లడిల్లి పోతున్న తనయులు చూస్తే..
మొగుళ్ల కోసం మాతృమూర్తి పడుతున్న మాయలు చూస్తూ...
ఉన్న బంధాలు వదలక అమ్మ బంధాలు అర్థం కాని స్థితిలో అబ్బాయి లుంటే...
ఆహా ఆ కారు కంటే ఈ కారు బాగుందని షికారు చేస్తుంటే..
అయ్యో నాకిక బ్రతుకెందుకన్న బజారు మాటలు తలుచుకుని...
అమ్మా అని ఆలింగణం చేసుకున్న ఆ యమ్మకు అన్ని తెలిసి నట్లేనా...
అకౌంట్లన్నందుకే అంతా మాయా చేస్తే...
ఈ అరడజను అకౌంట్ల మాటేమిటో మరి...
ఏ మాయవి ఇంకెన్ని మాయలు చేసి మనుష్యులని ముంచుతావే...

ఎవరీ మాయవి...ఏమిటా కథా...పూర్తి వివరాలు వచ్చే సంచికలో...

ప్రజాభూమి

## మంత్రులకు చంద్రబాబు వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

"విపక్షాల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడే తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మీరు సరిగా స్పందించకపోతే మీ స్థానంలో కొత్తవాళ్లు వస్తారు. ఇక మంత్రులు రోజులు లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. వైసీపీ నాయకులు మహిళల పట్ల కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని, వారి నిజ స్వరూపాన్ని ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వానికి నష్టం కలిగించే ఏ చిన్న విషయాన్ని కూడా ఉపేక్షించవద్దని, ప్రజాక్షేత్రంలో వాస్తవాలను బలంగా వినిపించాలని ఆయన ఆదేశించారు.

# సంపాదకీయం

## తండ్రి బీజేపీ ఎమ్మెల్యే.. కొడుకు టీడీపీ ఇన్ చార్జి



ఏపీలో కూటమి రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు కోసం పార్టీ మారిన టీడీపీ నేతలు.. సాంకేతికంగా బీజేపీ, జనసేనలో కొనసాగుతున్నప్పటికీ తమ మాతృ పార్టీతో బంధాన్ని తెంచుకోలేకపోతున్నారు. దీంతో తమ స్థానంలో వారసులను ప్రోత్సహించాలని టీడీపీ నాయకత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. తాము ఇతర పార్టీలో ఉన్నా టీడీపీ వ్యవహారాలన్నీ తమ కంట్రోల్ లోనే ఉండేట్లు చూసుకుంటున్నారు. టీడీపీ అధిష్టానం కూడా మిత్రపక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో పార్టీపై దృష్టి పెట్టాలని నిర్ణయించడంతో రాష్ట్రంలోని 31 నియోజకవర్గాల్లో కొత్తగా ఇన్ చార్జిలను నియమించే అవకాశం కనిపిస్తోంది.గత ఎన్నికల ముందు బీజేపీ, జనసేనతో కూటమి కట్టిన టీడీపీ.. ఇప్పుడు ఆ రెండు పార్టీలకు కేటాయించిన అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ తరఫున ఇన్ చార్జిలను నియమించాలని చూస్తోంది. ఇందులో భాగంగా బీజేపీకి కేటాయించిన 10, జనసేన ఎమ్మెల్యేలు ఉన్న 21 చోట్ల కొత్తగా టీడీపీ నేతలకు బాధ్యతలు అప్పగించాలని కసరత్తు జరుగుతోంది. రెండు మిత్రపక్షాలకు మొత్తం 31 సీట్లు కేటాయించగా, 29 స్థానాల్లో ఆ రెండు పార్టీలు గెలిచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల్లో కూటమి ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, పార్టీ పరంగా కార్యకర్తలకు అండగా ఉండాలనే ఆలోచనతో నియోజకవర్గ ఇన్చార్జిలను నియమించాలని టీడీపీ నిర్ణయించింది. ఇందులో భాగంగా అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి కుమారుడు మనోజ్ ను నియమించాలని భావించడం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. తండ్రి బీజేపీ ఎమ్మెల్యేగా ఉండగా, కుమారుడిని ఇన్చార్జిగా నియమించడంపై బీజేపీ స్పందన ఎలా ఉంటుందనేది ఆసక్తి రేపుతోంది. ఎన్నికల ముందు అనపర్తిని బీజేపీకి కేటాయించగా, అప్పట్లో టీడీపీలో ఉన్న ఎమ్మెల్యే నల్లమిల్లి తిరుగుబాటు చేశారు. దీంతో నల్లమిల్లిని టీడీపీ నుంచి బీజేపీలోకి పంపి ఆ పార్టీ తరపున పోటీకి అవకాశం కల్పించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

అయితే సాంకేతికంగా బీజేపీ ఎమ్మెల్యే అయినప్పటికీ నల్లమిల్లి మాత్రం టీడీపీతో సంబంధాలు వదులుకోలేకపోతున్నారు. ఎప్పుడైనా తనకు టీడీపీయే శాశ్వతమన్న భావనలో ఉన్న నల్లమిల్లి తనకు ప్రత్యామ్నాయంగా మరో నాయకుడికి అనపర్తి టీడీపీ పగ్గాలు అప్పగించకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నారని అంటున్నారు. దీంతో ప్రస్తుతం కొత్త ఇన్ చార్జి అన్వేషణను టీడీపీ ప్రారంభించగానే, తన కుమారుడు మనోజ్ ను రంగంలోకి దించారు ఎమ్మెల్యే నల్లమిల్లి. ప్రస్తుతం కూటమిలో ఐకమత్యం దెబ్బతినకుండా తాను తెరవెనుక ఉండి తన కుమారుడిని టీడీపీలో యాక్టివ్ చేయాలని చూస్తున్నారని అంటున్నారు. పార్టీలో యువతరాన్ని ప్రోత్సహించాలన్న ఆలోచన ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ కూడా మనోజ్ కు అనపర్తి బాధ్యతలు అప్పగించేందుకు సుముఖంగా ఉన్నారని చెబుతున్నారు. దీంతో తండ్రి కమలం పార్టీ అయినా కుమారుడు పచ్చ కండువా కప్పుకుని నియోజకవర్గంలో చక్రం తిప్పాలని చూస్తున్నారని అంటున్నారు.

## మేడమ్...మేడమే... సారు సారె...

మొదటిపేజీ తరువాయి

పత్రికలు ఘోషిస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. గత పాలకులు ఈ రాష్టాన్ని అవినీతి మయం చేసారని ఆందోళన చేసిన నాయకులే కొందరు కార్పొరేషన్ కు గండి కొట్టి కొత్త కొంప కట్టుకునే వారి కొంపలు కొల్లగొట్టి తమ కొంపలు బాగుచేసుకుంటుంటే అడిగే నాధుడు కరువయ్యారు. గత ప్రభుత్వ హయాంలో టిపిఒ గా ఉన్న గంధం ప్రసాద్ అవినీతి,అక్రమ సంపాదనకు నిలయంగా మారిన పశ్చిమ నియోజకవర్గ లోని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు నాటి కంటే ఎక్కువగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ తమ సంచులు నింపుకుంటుంటే ఆ అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే వారు లేరా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా వన్ టౌన్,43 డివిజన్ ,40 డివిజన్,భారతీనగర్ హరినారాయ వీధి,46 డివిజన్ రాజీవ్ శర్మ నగర్ ,53 డివిజన్ పాపయ్య నాయుడు వీధి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఉన్నతాధికారులు పరిశీలిస్తే పెద్ది ప్రసాదం ఎంత ముట్టింది,మురళీ గానం ఎంత బాగా వినపడిందో అట్లే అర్ధమవుతుంది. అయితే ఈ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ల అవినీతి పై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడం కోసం స్పందన ,కార్పొరేషన్ పిర్యాదు విభాగంలో ఇచ్చిన కూడా అక్కడ ఉండే సిబ్బంది నే కాదు ఆఖరికి కమిషనర్ కు కూడా కాసులివ్వనిదే ప్లాన్ ఇవ్వడం కుదరదని చెప్పుకొస్తుండటం తో నిర్మాణ దారుల్లో కొంతమంది అడిగినంత ఇచ్చుకో వడం జరుగుతుండగా బ్రోకర్ లు ,అక్రమ నిర్మాణ దారులు అడ్డగోలు వ్యవహారం చేసుకోవడం అనుకున్న అంతస్తులు హాయిగా అనుమతులు అరకొర ఉన్నట్లు చూపించడం నిర్మాణం చేపట్టడం పరిపాటిగా మరిపోతూనే ఉంది.ఇక ఆయా కార్పొరేటర్ ల సంగతి చెప్పనక్కర్లేదు. అందిన కాడికి మొదట వారే దోచుకోవడం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ కండువా కప్పుకుని తమ కక్కుర్తి పనులు చేసుకోవడం మళ్ళీ కార్పొరేషన్ మీటింగ్ లలో కహానీ మాటలు మాట్లాడి అబ్బా అనిపించుకోవడానికి ప్రయత్నం చేయడం అలవాటుపడిన సందర్భంలో ఈ అక్రమ కట్టడాలకు కళ్లెం వేసేదెవరు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ ఏరియా ప్రాతినిధ్యం వహించే ఎమ్మెల్యే ఈ అధికారుల తీరుపై ఆలోచన చేసే తీరిక లేదన్న విధానం ఒకటి కూటమి లో ఉన్న ఏదో ఒక పార్టీని ఆశ్రయించిన ఈ అక్రమ నిర్మాణ దారులు అంతా మనవారే అని అనుకోవడం అమ్యామ్యా చేసుకోవడం అంతా మామూలే అన్న ధోరణి ఏర్పడినట్లు తెలియ వస్తుంది.దీని తోఈ నీతి లేని అధికారులు కూడా నాకింత నీకింత అని అనుకుంటూ అప్పనంగా దోచుకుంటున్న ట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఈ కార్పొరేషన్ లో ఉన్న అవినీతి కంపు కడిగేవారెవరో అన్న ఆలోచన లో కార్పొరేషన్ ప్రజలు ఉన్నారు





## కూలిన మహిసాగర్ నది వంతెన

మొదటిపేజీ తరువాయి

ప్రమాదం తర్వాత సంఘటనా స్థలంలో గందరగోళం నెలకొంది. స్థానికులు, వడోదర అగ్నిమాపక శాఖ మరియు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (NDRF) బృందాలు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇప్పటివరకు 5 మందిని రక్షించారు, వారిలో కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. దర్యాప్తుకు ఆదేశించిన ముఖ్యమంత్రిసంఘటన తీవ్రత దృష్ట్యా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సాంకేతిక నిపుణుల బృందాన్ని సంఘటనా స్థలానికి పంపి ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించారు. రోడ్డు మరియు భవనాల శాఖ కార్యదర్శి పిఆర్ పటేలియా మాట్లాడుతూ, "గంభీర వంతెన దెబ్బతినడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మాకు సమాచారం అందింది. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించడానికి నిపుణుల బృందాన్ని సంఘటన స్థలానికి పంపారు.వంతెన శిథిలావస్థకు చేరుకుంది మరియు ముందస్తు హెచ్చరిక ఇవ్వబడింది1981లో నిర్మించబడి 1985లో ప్రారంభించబడిన ఈ 900 మీటర్ల పొడవైన గంభీర వంతెన వడోదర, ఆనంద్, భరూచ్ మరియు సౌరాష్ట్ర ప్రాంతాలను కలిపే ముఖ్యమైన మార్గం. ఈ వంతెన భారీ వాహనాలు, రైతులు మరియు రోజువారీ ప్రయాణికులకు ముఖ్యమైనది. అయితే, కాలక్రమేణా దీని పరిస్థితి క్షీణించింది. స్థానిక ఎమ్మెల్యే చైతన్య సింగ్ ఝాలా ఇప్పటికే ఈ వంతెన యొక్క పరిస్థితి గురించి హెచ్చరించారు మరియు కొత్త వంతెనను డిమాండ్ చేశారు. ఇటీవల స్థానిక టీవీ ఛానల్ కూడా దాని పరిస్థితిని హైలైట్ చేసి ప్రమాదం జరిగే అవకాశాన్ని వ్యక్తం చేసింది.

అయినప్పటికీ, వాహనాల కదలికను ఆపలేదు.కొత్త వంతెనకు ఆమోదం, కానీ చర్య ఆలస్యంగా తీసుకున్నారుప్రమాదం తర్వాత, ప్రభుత్వం రూ.212 కోట్లతో కొత్త వంతెన నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీని కోసం సర్వే కూడా పూర్తయింది. కానీ స్థానిక ప్రజలు మరియు ప్రతిపక్ష పార్టీలు సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే, ఈ విషాదాన్ని నివారించేవారని ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాంగ్రెస్ నాయకుడు అమిత్ చావ్డా సోషల్ మీడియాలో మాట్లాడుతూ, "ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలను వేగవంతం చేయాలి మరియు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలి" అని అన్నారు.రక్షణ చర్యలు మరియు ట్రాఫిక్ ప్రభావితమయ్యాయివడోదర మున్సిపల్ కార్పొరేషన్, అత్యవసర ప్రతిస్పందన కేంద్రం మరియు NDRF బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. స్థానిక డైవర్లు మరియు పడవల సహాయంతో నదిలో చిక్కుకున్న ప్రజలను మరియు వాహనాలను రక్షించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదం వడోదర-ఆనంద్ రహదారిపై రాకపోకలను పూర్తిగా నిలిపివేసింది, దీనివల్ల రైతులు, వ్యాపారులు మరియు రోజువారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వడోదర నుండి గోత్రి, చాని మరియు నిజాంపురకు వెళ్లే మార్గాలను ప్రత్యామ్నాయ



మార్గాలుగా సూచించారు.పాత మౌలిక సదుపాయాలపై మళ్ళీ ప్రశ్నలు లేవనెత్తారుఈ ప్రమాదం మరోసారి గుజరాత్‌లోని పాత మరియు బలహీనమైన మౌలిక సదుపాయాల పరిస్థితిపై ప్రశ్నలను లేవనెత్తింది. 2019-20లో ఈ వంతెన మరమ్మతు కోసం రూ. 1.75 కోట్లు ఖర్చు చేశారు, అయితే మరమ్మతు పనులు తాత్కాలికంగా మరియు సరిపోలేదని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో భారీ వాహనాల ఒత్తిడి మరియు గుంతలు వంతెన పరిస్థితిని మరింత బలహీనపరిచాయని నిపుణులు భావిస్తున్నారు.ఇప్పుడు అంద<రి దృష్టి దర్యాప్తు నివేదికపై ఉంది, ఇది ప్రమాదానికి కారణాలు మరియు బాధ్య తలను స్పష్టం చేస్తుంది. అలాగే, భవిష్య త్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నారు





## ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకే బంగారుపాళ్యం వచ్చా?

### చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్‌యార్డులో మామిడి రైతులకు వైయస్ జగన్ పరామర్శ

ప్రజాభూమిప్రతినిధి,చిత్తూరు జిల్లా:

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిద్రపోతుందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. రైతుల జీవితాలు నాశనం చేయాలని ప్రభుత్వమే కుట్రలు చేస్తుందని, రైతులను రౌడీ షీటర్లతో పోలుస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై మాట్లాడితే భయమెందుకని ప్రశ్నించారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని లేపేందుకు బంగారుపాళ్యం వచ్చానని ఆయన హెచ్చరించారు. కనీస గిట్టుబాటు ధర లేక తీవ్ర కష్ట నష్టాల్లో కూరుకుపోయిన మామిడి రైతులను పరామర్శించేందుకు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డు సందర్శించారు. అక్కడ మామిడి రైతులను కలిసి, వారి సమస్యలు ఆరా తీసిన వైయస్ జగన్, ఆ తర్వాత అక్కడే మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్ ఏమన్నారంటే..

మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చాను. వైయస్ జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానీయకుండా అడ్డుకున్నారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారు. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ



ఆంక్షలు? అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారు.వరికి కూడా ధర లేదు. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదు.ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా?.ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న.. ఏటా మామిడి కొనుగోలు ఉంటుంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయ దంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు.కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు.ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు.మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు.ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది.ఇవాళ అన్ని వ్యవస్థలునిర్వీర్యమయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి.లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది?దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా?ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది వైయస్ జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకొండి అని జగన్ అన్నారు.

## గిరి ప్రదక్షిణ రథం ప్రారంభం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



సింహాచలం తొలి పావంచల దగ్గర గిరి ప్రదక్షిణ రథాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, విశాఖ ఎంపీ ఎం.భరత్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. స్వామి వారి రథం కొండ చుట్టూ 32 కిలో మీటర్ల దూరం ప్రయాణించి మళ్లీ తొలి పావంచల వద్దకు చేరుకుంటుంది. మార్గ మధ్యలో భక్తుల పూజలు అందుకుంటూ రథం ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ వల్ల భూ ప్రదక్షిణ చేసిన పుణ్యం దక్కుతుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని.. దేవస్థానం, జీవీఎంసీ, పోలీస్ తదితర అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా గిరి ప్రదక్షిణ విజయవంతం చేస్తామని చెప్పారు. దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ పి.వి.నరసింహం పాల్గొన్నారు.

## జీవీఎంసీ పారిశుభ్ర కార్మికులకు టీషర్టు పంపిణీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ శ్రీ కందుల నాగరాజు పారిశుభ్ర కార్మికులకు టీషర్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సెక్రటరీలు, పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. కార్మికుల సేవలకు చిన్న గౌరవ సూచికగా ఇది

## 68, 71 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పారిశ్రామిక నగరమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు జివిఎంసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ గాజువాక నియోజకవర్గం పరిధిలో 68, 71 వార్డులలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వార్డ్ కార్పొరేటర్లు రాజాన రామారావు, గుడివాడ వెంకట సాయి అనూష లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బుధవారం 68వ వార్డు పరిధిలోని అక్కిరెడ్డిపాలెం, గోవింద అప్పన్న కాలనీ, మింది, చిన్న అక్కిరెడ్డిపాలెం తదితర ప్రాంతాలలో సుమారు రూ.236.05 లక్షలు జీవీఎంసీ నిధులతో వి ఆర్ సి సి డ్రైన్, సిసి రోడ్లు, సిసి కల్వర్టులు, సిసి డ్రైన్లు, బిటి రోడ్లు, ఎస్ డబ్ల్యు డ్రైన్ మొదలైనవి అలాగే 71వ వార్డు పరిధిలోని కుంచుమాంబ కాలనీ, విశ్వేశ్వరయ్య నగర్, ఆటోనగర్, శ్రీరామ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.79.41 లక్షలు జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు మొదలైన అభివృద్ధి పనులకు రెండు వార్డులలో కలిపి మొత్తంగా రూ.315.46 లక్షల వ్యయం తో శంకుస్థాపన చేశామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు గాజువాక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని మేయరు కొనియాడారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక పరిధిలోని ప్రతి వార్డును జీవీఎంసీ ఎమ్మెల్యే నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖలోని పారిశ్రామిక నగరమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్నాధం, బొడ్డు నరసింహ పాత్రుడు, కార్యనిర్వాహక ఇంజినీరు ఎమ్.ఆర్.ఎస్ అపారావు, ఎమినిటీస్ కార్యదర్శులు, జీవీఎంసీ సిబ్బంది, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తల లాఠీచార్జి పై పోలీసులపై మాజీ సీఎం జగన్ ఆగ్రహం

చిత్తూరు, ప్రజా భూమి



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చిన నేపథ్యంలో అభిమానులు, రైతులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బంగారుపాళ్యంకు తరలివచ్చారు. వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా పోలీసులు అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికీ అభిమానులు, కార్యకర్తలు తమ ప్రియతమ నాయకుడి కోసం తరలివచ్చారు. ఈ క్రమంలో వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈనేపథ్యంలో పోలీసుల ఓవరాక్షన్, లాఠీచార్జ్‌పై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో వైఎస్సార్‌సీపీ నాయకుడు తీవ్రంగా గాయపడ్డారు. చంద్రగిరి యువజన విభాగం కార్యదర్శిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో అతడి తలకు బలమైన గాయమై.. రక్తస్రావం జరిగింది. ఈ విషయం తెలిసి.. బంగారుపాళ్యం వద్ద కారు దిగేందుకు వైఎస్ జగన్ ప్రయత్నించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులను కొట్టారని కారు దిగేందుకు వైఎస్ జగన్‌కు తెలియడంతో కారును ఆపారు. లాఠీచార్జ్‌లో గాయపడిన కార్యకర్త వద్దకు వెళ్లేందుకు జగన్ ప్రయత్నించారు. ఈ క్రమంలో వైఎస్ జగన్‌ను కారు దిగకుండా ఎస్పీ మణికంఠ అడ్డుకుని ఓవరాక్షన్ చేశారు. వైఎస్ జగన్ కారు దిగకుండా.. అక్కడి నుంచి పంపించేశారుదీంతో, చిత్తూరు పోలీసులపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల లాఠీచార్జ్‌పై వైఎస్ జగన్ సీరియస్ అయ్యారు. గాయపడిన పార్టీ నేతను పరామర్శించనివ్వరా అంటూ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదెక్కడి న్యాయం అంటూ మండిపడ్డారు. మరోవైపు.. బంగారుపాళ్యంలో పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. పోలీసుల చెక్ పోస్టులు, వాహనాల తనిఖీలు చేస్తూ.. వైఎస్ జగన్ కాన్వాయ్ వాహనాలనూ లెక్కించి పంపుతున్నారు. హెలిప్యాడ్ నుండి మార్కెట్ యార్డు వరకు రోడ్డు పొడవునా చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. తనిఖీల్లో భాగంగా ఒక ఎస్కాట్ వాహనాన్ని కూడా పోలీసులు ఆపేశారు. వైఎస్సార్‌సీపీ నేతల కార్లకూ అనుమతి లేదంటూ నిలిపివేశారు. హైవే మీద బారికేడ్లు పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారు.

## వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం మలగూరు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు నరసింహులు పై దాడి చేసి పరారైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు సోమందేపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నరసింహులు తన సొంత పనుల నిమిత్తం మరో ఇద్దరితో కలిసి హిందూపురం పట్టణానికి వచ్చారు. పనులు పూర్తి చేసుకుని నరసింహులతో పాటు మరో ఇద్దరు, ముగ్గురు కలిసి ద్విచక్ర వాహనంలో తిరిగి తన సొంత ఊరికి వెళుతూ ఉండగా మలగూరు రైల్వే స్టేషన్ సమీపంలో వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనంలో ముగ్గురు వెళుతూ వెనుక కూర్చున్న నరసింహులపై దాడి చేశారు. దీంతో తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఇది గమనించిన మరో ఇద్దరు వారిని పట్టుకోవడానికి ప్రయత్నం చేసినప్పటికీ వారు పారిపోయారు. గాయపడిన నరసింహులు హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఈ సంఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వెల్‌డన్ లక్ష్మీశ.. కీప్ ఇట్ అప్..

- రెడ్‌క్రాస్ సేవలకు కలెక్టర్ లక్ష్మీశకు గవర్నర్ ప్రశంసలు
- నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదు, సామాజిక సేవలో కృషికి గుర్తింపు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:




ఎక్కడ విధులు నిర్వర్తించినా, ఏ హోదాలో ఉన్నా జనం నాడి పట్టి వారి బాగోగుల కోసం పరితపించే వ్యక్తిగా ఐఏఎస్ అధికారి డా. జి.లక్ష్మీశకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా, జిల్లా రెడ్‌క్రాస్ శాఖ అధ్యక్షులుగా సేవలందిస్తున్న ఆయనకు తాజాగా మరో పురస్కారం లభించింది. రెడ్‌క్రాస్‌కు నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదులో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా.. సామాజిక సేవలో చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వార్షిక సమావేశంలో అవార్డు అందుకున్నారు. వెల్ డన్.. కీప్ ఇట్ అప్ అంటూ లక్ష్మీశను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పార్వతీపురం ఐటీడీఏ పీవోగా వినూత్నంగా ప్రెగ్నెంట్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటుకు శ్రీకారంచుట్టింది మొదలు ఆపై ఎక్కడ పనిచేసినా విధి నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించారు లక్ష్మీశ. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఎన్‌టీఆర్ జిల్లాలోనూ రెడ్‌క్రాస్ ద్వారా పెద్దఎత్తున కార్యక్రమాలకు సారథ్యం వహిస్తున్నారు. నవ్య రాజధానికి గేట్‌వే అయిన విజయవాడలో ఎప్పటికప్పుడు భారీ కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ కార్యక్రమాల్లోనూ రెడ్‌క్రాస్ భాగమై వాటి విజయవంతంలో కీలకపాత్ర పోషిస్తోంది. రక్తదాన శిబిరాల ఏర్పాటు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై యువతను జాగృతం చేయడం.. ఇలా వివిధ కార్యక్రమాల్లో జిల్లా రెడ్‌క్రాస్ యూనిట్ ముందుంటోంది. పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేని విధంగా ఆవిష్కరించిన వినూత్న పీ4 విధానం అమల్లోనూ రెడ్‌క్రాస్ ఓ గొప్ప అడుగుతో అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఏకంగా ఒక సచివాలయం పరిధిలోని మొత్తం 278 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరించేందుకు తాజాగా ముందుకొచ్చింది. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది: గవర్నర్ నుంచి అవార్డు స్వీకరించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని.. ఈ విజయం స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా సామాజిక సేవలో జిల్లాకు మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తానని.. అదేవిధంగా స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు టీమ్ ఎన్‌టీఆర్‌తో కలిసి ముందుకు వెళ్తానని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, ట్రెజరర్ పి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక కార్మిక సమ్మె విజయవంతం

-పట్టణంతోపాటు, తూముకుంట పారిశ్రామిక వాడలో భారీ ర్యాలీ, మానవహారం
-లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా హిందూపురం పట్టణం, హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో బుధవారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మె విజయవంతమైంది. సీఐటీయూ, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం, ఏంటీయూసీ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నుంచి వేలాది మంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ కదం తొక్కారు. పట్టణంలోని ఇందిరా పార్కు నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్, బెంగళూరు రోడ్డు, పరిగి బస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. సర్కిల్ వందలాది మంది కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ర్యాలీలో లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 6 గంటలు పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినదించారు. తూముకుంట పారిశ్రామిక వాడలో వందలాది మంది కార్మికులు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, కార్మిక నేత రవి కమార్, బ్యాంక్ యూనియన్ నాయకులు సంయుక్తంగా విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్మిక వర్గం హక్కులను కాలరాస్తోందన్నారు. మోదీ సర్కార్ బాటలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా పయనించి కార్మిక ద్రోహులుగా నిలుస్తున్నాయన్నారు. మరో వైపు దేశానికి వెన్నుముఖ రైతని, అటువంటి రైతుకు నేడు గిట్టుబాటు ధర లేక పండించిన పంటకు గ్యారెంటీ లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు పోరాట ఫలితంగా వెనక్కి తీసుకున్న చట్టాలను నేడు దొడ్డి దారిలో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జారీ కులు జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ పట్టణ కన్వీనర్ రాము, కో కన్వీనర్ రామకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, మెడికల్ రీప్స్ యూనియన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రామ్మూర్తి, ఆశా వర్కర్స్ యూనియన్ మమతమ్మ, రాజమ్మ, సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, గణేషు, మూర్తి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అరుణ, సెక్టర్ లీడర్స్ శిరీష, నాగమ్మ, పద్మక్క, శైలజ, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, ఉపాధ క్షులు చంద్ర, బాబయ్య, మహిళా నాయకులు కవిత, గంగరత్న, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ, ఆర్.ఎల్.ఎఫ్ యూనియన్ నాయకులు లక్ష్మీకాంతం, జయచంద్ర, మార్కెట్ హమాలీ యూనియన్ నాయకులు ఇర్ఫాన్, రెహమాన్, అయ్యప్ప, హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ ప్రసన్నకుమార్, బాలకృష్ణ. రంగనాథ్, శశి కుమార్, రోల్ వెల్, విప్రో, పవర్ గేర్ కార్మిక సంఘం నాయకులు సుధాకర్, తిప్పేస్వామి, సత్యనారాయణ, హరీష్ రెడ్డి, బాబు, చిన్నపయ్య, శామ్యూల్, జగదీష్, అబ్రా తోపాటు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే మహిళాభివృద్ధి సాధ్యం

-ఆర్పీ లకు ట్యాబ్ లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ డిఈ.రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మహిళల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సంఘాల్లోని రిసోర్స్ పర్సన్ లకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పురపాలక సంఘం పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు సేవలు వేగంగా అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ట్యాబ్ లను అందజేయడం జరుగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర సేవలను, పథకాలను వేగంగా మహిళలకు అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విధానానికి అడుగులు వేస్తోందని, అందులో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలోని 2680 సంఘాలు ఉండగా 81 మంది ఎస్.ఎల్.ఎఫ్, ఆర్.పి.లు, రెండు పట్టణ సమాఖ్యలు మొత్తం 83 మంది మెప్మా పరిధిలో సమాఖ్యల రిసోర్స్ పర్సన్ లు వివరాలను చరవాణిలో నమోదు చేయడం జరిగేదన్నారు. మెప్మాకు చెందిన పలు యాప్ లు చరవాణిలో డౌన్ లోడ్ చేసుకొని వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అనుసంధానం చేసేవారని తెలిపారు. అయితే ఒక్కో సారి అవి సక్రమంగా పని చేయక ఇబ్బందులు ఎదుర్కొం టుండడంతో దీన్ని గమనించిన ప్రభుత్వం అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటి లలోని ఆర్.పి.లకు, మెప్మా సిబ్బందికి ట్యాబ్ లు అందజేయడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, మొబైల్ బుక్ కీపింగ్, స్వయం ఉపాధి కింద వ్యక్తిగత, సంఘాల సభ్యులకు ఆర్థికంగా సహాయం చేకూర్చి స్వయం సహాయక లింకేజి ద్వారా సంఘాల ఏర్పాటుకు ట్యాబ్ లు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి రెడ్డి, సునీత, నాగేంద్రమ్మ, రహమత్ బీ, నాగమణి, ఆయూబ్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, డైమండ్ బాబా, హనుమంతు, అంజి, ఇలియాజ్, శశికళ, మెప్మా టీఎంసీ గంగులయ్య, టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మెప్మా సిబ్బంది సీ.ఓ.లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## జిల్లా వైకాపా సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగాయోగానంద రెడ్డి

ప్రజాభూమి, తిరుపతి రూరల్



చిత్తూరు ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణ పట్టు పంచాయతీ ఎంపీటీసీ యోగానంద రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి , చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాపై ఉన్న నమ్మకంతో ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీగా నియమించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ప్రచురించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి కార్యకర్తలు నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## కాపునాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో ఇమ్మడి కాశీనాథ్ ను సన్మానించిన జనసేన మహిళలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలో జరిగిన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన విజయవంతం చేసిన జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించిన నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ను కాపునాడు మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో జనసేన మహిళలు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలు చేయాలని వారు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన విజయవంతంగా ముగిసింది అని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నియోజకవర్గ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ జార్జి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ యాపర్తి. సునీత , లాయర్ నంద్యాల. సుజాత, సిద్ధం లక్ష్మి, గీత నియోజకవర్గ జనసేన నాయకులు కాశీ రామ్ సింగ్, చాలులే.నరసింహులు, తర్లుపాడు జనసేన మండల అధ్యక్షులు చేతుల. శ్రీనివాసులు, గంజరపల్లి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి


ప్రజాభూమి, వేంపల్లె




కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.ఎన్ తులసి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ కార్మిక, కర్షకులు సమాజానికి వెన్నెముక లాంటివారని, వీరి శ్రమను దోచుకోవడం అన్యాయమన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు బాదుల్లా, బళ్ళారపు రామాంజనేయులు, చల్లా బాలాజీ, బుజ్జి, ప్రసాద్, చిన్న, సిపిఐ నాయకులు బ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, నాగరాజు, బాషా, చిన్నఓబుల్ రెడ్డి, ఆప్ నాయకుడు రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో గృహం దగ్ధం

ప్రజాభూమి, వేలేరుపాడు



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ గృహం దగ్ధమైన సంఘటన బుధవారం సాయంత్రం మండలంలోని మల్లారం గ్రామంలో సంభవించింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పద్దం సుందరయ్య అనే వ్యక్తికి చెందిన గృహం సాయంత్రం సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా వంటలు హాలుముకున్నాయని, దీనితో భయభ్రాంతులకు గురైై గృహస్తులు అంత బయటకు పరుగులు తీయడంతో క్షణాల్లో మంటలు గృహం మొత్తం ఆవరించి సర్వం కోల్పోయారని, కట్టు బట్టలతో ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. అయితే ఈ గృహం వేరేగా ఉండటంతో ఈ ప్రమాదం ఒక్క గృహంతోనే సరిపెట్టుకుందని, అదే దగ్గర వరుసలో ఉంటే మరింత ప్రమాదం చోటు చేసుకునేదని గ్రామస్తులు పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన సుందరయ్యను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సమ్మె చేసిన కార్మిక సంఘాలు





ప్రజాభూమి ,వేలేరుపాడు

ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక సంఘాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను నిరసిస్తూ బుధవారం మండలంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, నిరసన సమ్మె కార్యక్రమాలు చేశాయి. ప్రభుత్వ తీరును నిరసిస్తూ, హక్కులనుహరిస్తూ ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా వేలేరుపాడు మండలంలో అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లు మరియు అసాంఘిటిత కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. నాలుగు కార్మిక కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, స్కీం వర్కర్లకు నెలకు 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని ,తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ,లేనిపక్షంలో కార్మిక, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని నాయకులు హెచ్చరించారు. ఈ విధంగా సిపిఐ ,సిపిఎం, ప్రజాపందా నాయకులు, కార్యకర్తలు, ఆయా అనుబంధ సంఘాలు ఈ కార్యక్రమంలో వేరువేరుగా పాల్గొన్నారు.

# శ్రీ త్రిపుర సుందరీ దేవికి ఆషాడమాస సారె

ప్రజాభూమి, బుట్టాయగూడెం



స్థానిక శివాలయంలో కొలువై ఉన్న శ్రీ త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి భక్తులు ఆషాడ మాస సారె సమర్పించారు. ఆలయ కార్యనిర్వాహక ధర్మకర్త గొట్టుముక్కల మల్లికార్జునరాజు, సూర్య కుమారి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం గ్రామానికి చెందిన భక్తులు వివిధ రకాల పండ్లు, మిఠాయిలు, నూతన వస్త్రాలను సారెగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ గ్రామంలోని ఆలయాలలో కొలువై ఉన్న అమ్మవార్లకు ఆషాడ మాస సందర్భంగా సారె, చీరలను సమర్పించడం ప్రాచీనమైన హిందూ సంప్రదాయం అన్నారు. భక్తులచే కుంకుమ పూజలు, సుహాసిని పూజలు చేయించారు. అమ్మవారికి సమర్పించిన సారెను భక్తులకు ప్రసాదంగా అందించారు.

# కామయ్యపాలెం లో సిసి రోడ్డు, ఊర చెరువు కలవర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం లో 4 లక్షల 50 వెలతో నూతన సిసి రోడ్డు మరియు 3.90లక్షలతో ఊర చెరువు కలవర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవి కుమార్ శంఖస్థాపన చేశారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాల అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం లో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, ఒక సవత్సర కాలం లో నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసామన్నారు.సీయం చంద్ర బాబు డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ సారద్యం లో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.

# ఏలూరులో జనసేన సిటీ వైడ్ ఫ్యాన్స్ కమిటీకి నూతన నిర్వాహకుల నియామకం..

**- పూల శ్రీను అధ్యక్షుడిగా, ప్రేమ్ కుమార్ సెక్రటరీగా, దోసపర్తి రాజు గౌరవాధ్యక్షుడిగా ఎంపిక..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జనసేన పార్టీ అభిమాన విభాగం మరింత బలోపేతం కావాల్సిన దిశగా చర్యలు తీసుకుంటూ, ఏలూరు సిటీ వైడ్ ఫ్యాన్స్ కమిటీకి నూతన బాధ్యతలు అప్పగిస్తూ నియామకాలు చేపట్టారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు పూల శ్రీనుని ఫ్యాన్స్ కమిటీ అధ్యక్షుడిగా నియమించగా, పత్తేబాద ప్రేమ్ కుమార్ ను సెక్రటరీగా, దోసపర్తి రాజును గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పూల శ్రీను అభిమానులతో కలిసి పార్టీ కార్యాలయానికి ఊరేగింపుగా వచ్చి, బాణాసంచాలు కాల్చి, ఆనందోత్సాహాలతో నియామకాన్ని జరుపుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ మార్పులు జరుగుతున్నాయని తెలిపారు. పూల శ్రీను మొదటి నుంచి మెగా ఫ్యామిలీ వీరాభిమాని కాగా, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏడాది అన్నదానాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపుతున్నారని ఆయన కొనియాడారు. అలాగే జనసేన సభ్యత్వ నమోదులోనూ చురుకుగా పాల్గొంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా నియమితులైన నూతన కమిటీని పలువురు నాయకులు, కార్యకర్తలు, మెగా అభిమానులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పొలిమేర దాసు, భీమవరపు సురేష్, మెగా అభిమానులు పీ.జగన్, డి.పెదబాబు, అరవింద్, రోహిత్, కె.సతీష్, జనసేన పండు, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల శ్రీను మాట్లాడుతూ, "పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన సిద్ధాంతాలను యువత ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా లక్ష్యం. పార్టీ బలోపేతానికి నన్ను ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు," అని తెలిపారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి..

**కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్) మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కార్యాలయంలో కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు విడుదల చేయాలని ఎంపీ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ తో ఎంపీ చర్చించారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరఫున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.అఖిల భారత రైతు కూలి సంఘం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా అఖిలభారత రైతు కూలీ సంఘం (ఎ ఐ కె ఎం ఎస్) ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. బుట్టాయగూడెం సెంటర్లో రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలు తగ్గించాలని మరియు కార్మిక రంగానికి ఎనిమిది గంటల పని విధానమే కొనసాగించాలని గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర నుండి నెహ్రూ బొమ్మ , జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు ర్యాలీ, ప్రదర్శన చేపట్టారు. ఈ సమ్మెను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ నాయకుడు కారం రాఘవ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ దారులకు కట్టబెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా నూతన వ్యవసాయ చట్టాలను తీసుకువస్తుందని విమర్శించారు. అంతేకాకుండా వ్యవసాయ ఎరువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నాయన్నారు. దీనివలన రైతులు వ్యవసాయం దండగ అన్న మాదిరిగా తయారు చేస్తున్నారన్నారు. కావున రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, రైతులకు మేలైన మందులు, ఎరువులు తక్కువ రేటుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి మాట్లాడుతూ కష్టపడి ఆరుగాలాం పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించకుండా, శ్రమ దోపిడీ చేయడం సరైనది కాదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడం దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతి లోనే 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పి వై ఎల్ డివిజన్ సహాయ కార్యదర్శి తగరం బాబురావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ పట్ల నిరంకుశంగా వ్యవహరించడం పట్ల మండిపడ్డారు. 32 లక్షలు మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆదాని, అంబానీలకు కట్టబెట్టేందుకు నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాలను తీసుకువస్తుందన్నారు. ప్రైవేట్ విత్తనాల కంపెనీలు నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నాయని అన్నారు. సంపదను కొల్లగొట్టేందుకు ఆదివాసులను అడవుల నుండి గెంటివేసే కుట్రలు పన్నుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఏఐకేఎంఎస్ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, గోగుల పండు, గురుగుంట రమేష్, పాయం మూకరాజు, పూనం రాముడు, కొమరం నాగర్జున, మామిడి మురళి, కోర్స వెంకటేష్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్, కట్టం నాగేశ్వరావు, గోగుల ధర్మరాజు, గురుగుంట్ల చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని, లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత రంగాల కార్మికులు భారీ ప్రదర్శన, ర్యాలీ చేపట్టారు. బుట్టాయిగూడెం తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, వివో ఏలు, వీఆర్ఏలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులు చట్టాలు వర్తించని, కార్మికులందరు బానిసలుగా మారవలసి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ వస్తే సంఘం పెట్టుకునే హక్కును కూడా కోల్పోతామని చెప్పారు. కార్మికుల హక్కులకు లేబర్ కోడ్స్ అత్యంత ప్రమాదకరమైనవిగా మారతాయని అన్నారు. కార్మికులు సమ్మె చేసే హక్కును రద్దు చేయడంతోపాటు, అనేక కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా లేబర్ కోడ్స్ వల్ల పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ, ఆరోగ్య భద్రత, పని గంటలు, వారంతపు సెలవులు, లీవులు తదితర హక్కులను కోల్పోతారని వివరించారు. ఈ లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1992 సుప్రీం కోర్టు తీర్పును పరిగణలోకి తీసుకొని కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, వివో లు, ఉపాధి హామీల పని చేసే వారిని వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు, సామాజిక భద్రత అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తామ ముత్యాలమ్మ మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించి,ఎరువులు పురుగుమందులు ధరలు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు మారాయమ్మ, సిఐటియు మండల అధ్యక్షురాలు కె.పుష్ప, రామలక్ష్మి, సుధ, వీరమణి, గిరిజన సంఘం నాయకులు, బుల్లెమ్మ, భీమరాజు, సత్యనారాయణ, అనూష, రాణి తదితరులు పాల్గొన్నారు.

# 10న మేగా పేరెంట్స్ డే నిర్వహణకు సర్వసన్నద్ధం..

**మెగా పేరెంట్స్ డే సమావేశాలను విజయవంతం చేయాలి..**
**ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ డే సమావేశాలను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులతో మెగా పేరెంట్స్ డే నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా సమావేశాలను నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 1810 ప్రభుత్వ, ప్రైవేటు 558 పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం కు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనేలా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు క్రమ పద్ధతిలో అమలు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం అందరికిఅందేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎస్.ఆర్.వి.కె.ఎం. కిట్స్ అందరికి అందేటట్లు, యూనిఫామ్స్ అందరూ వేసుకునేటట్లు,తల్లికి వందనం రాని అర్హులైన వారు ధరఖాస్తుచేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల విద్యార్థులందరికి హెల్త్ చెకప్స్ పూర్తిచేసి ప్రతి విద్యార్థికి హెచ్ పిసి కార్డ్స్ పూర్తి వివరాలతో అందేటట్లు చూడాలన్నారు. విద్యార్థులంతా స్కూల్ యూనిఫామ్ తో హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిపేరుతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెగా పిటిఎం నిర్వహించాల న్నారు. ముంద స్తుగా వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశం రోజుల తల్లిదండ్రులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు. తల్లికి వందనం లబ్దిదారులు తమ అభిప్రాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ఐఓ యోహాన్, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, సమగ్ర శిక్షా ఎపిసి పంకజ్ కుమార్, జిల్లాలోని పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సుస్థిరపాలనకు శ్రీకారం చుట్టింది ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



గత వైసిపి ప్రభుత్వ అస్తవ్యస్త పాలనతో ప్రజల్లో నెలకొన్న గందరగోళ పరిస్థితులను చక్కదిద్దీ, ప్రతీ అంశంలోనూ స్పష్టమైన వైఖరితో కూటమి ప్రభుత్వం సుస్థిరపాలనకు శ్రీకారం చుట్టిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లక్ష్యసాధన దిశగా కొనసాగుతోంది. నియోజకవర్గంలో కలియతిరుగుతోన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సరికొత్త పంథాతో ముందుకు సాగుతున్నారు. ఇదేక్రమంలో తాజాగా బుధవారం స్థానిక 47వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే చంటికి స్థానిక నాయకులు, ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. ఇదేసమయంలో డివిజన్‌లోని ప్రతి ఇంటికీ వెళ్ళిన ఆయన, అక్కడున్న వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నదీ, లేనిదీ, స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేరీతిలో ప్రజల నుండి కూడా ప్రతిస్పందన లభించింది. ఎక్కువ మంది ప్రజలు కూటమి పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా, పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే చంటి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా ఉచిత గ్యాస్ సబ్సిడి. సొమ్ములు బ్యాంక్ ఖాతాలకు జమకావడం లేదని తెలుపుగా, ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే చంటి, జిల్లా కలెక్టర్‌తో పాటూ సంబంధిత శాఖామంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇలా పలు సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ డివిజన్‌లో పర్యటనను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా అనేక ప్రజా సమస్యలు తన దృష్టికి రావడం జరుగుతోందన్నారు. సుపరిపాలనకు ఇదెంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇళ్ళ కేటాయింపు విషయంలో కూడా త్వరలోనే స్పష్టతనిస్తామని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్ వందనాల దుర్గాభవానీ, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాదగయా క్షేత్రంలో హిందూ స్మశాన వాటికలో ఊరు -మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ సారథ్యంతో చెక్కా నూకరాజు కుటుంబ నీటి సౌకర్యం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలో పాదగయా క్షేత్రం వద్ద గల హిందూ స్మశాన వాటిక నందు అంత్యక్రియలకు హాజరు అయ్యే వారికి కార్యక్రమం అనంతరం స్నానం చేయుటకు తగిన సౌకర్యాలు లేని కారణంగా దాని ఏర్పాటుకు మన ఊరు -మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు స్పందించి,వైశ్య ప్రముఖులు స్వర్గీయ చెక్కా నూకరాజు కుటుంబ సభ్యులను సంప్రదించగా వారు అంగీకరించి లక్ష రూపాయల విరాళంతో అవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.పురపాలక సంఘం కమీషనర్ కనకారావు ప్రారంభం చేశారు.కమీషనర్ మాట్లాడుతూ దాతల సహకారం, ప్రభుత్వ నిధులతోనూ పట్టణం అభివృద్ధి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన చెక్కా నూకరాజు కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొండేపూడి శంకరరావు, కార్యదర్శి అల్లవరపు నగేష్,స్వర్గీయ చెక్కా నూకరాజు కుమారులు వెంకట సుబ్రహ్మణ్య శ్రేష్టి,నాగేశ్వరావు, మాణిక్య నాగభూషణం (నానాజీ ) తదితరులు పాల్గొన్నారు.

## కొడవలి గ్రామంలో రాజుచెరువు 3.34 లక్షలతో పూడికతీత మరమ్మతు పనులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో రాజుచెరువు 3.34 లక్షల రూపాయలతో పూడికతీత మరియు మరమ్మతు పనులు జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి చెరువు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ బీసీ నాయకులు నక్క బద్రి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి,చెరువు ప్రెసిడెంట్ కుక్క రామకృష్ణ,వైస్ ప్రెసిడెంట్ ముప్పనబోయిన సత్యనారాయణ,నంబర్ బొడ్డు మాధవ,నంబర్ తోట సత్యనారాయణ,జనసేన నాయకులు జనసైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం

**పాల్గొన్న ఏలేశ్వరం ఎం పి పి గొల్లపల్లి బుజ్జి**
**జె అన్నవరం లో సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం.**





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సూచన మేరకు ఏలేశ్వరం మండలం జడ్డింగి అన్నవరం గ్రామంలో సుపరిపాలన. తొలి అడుగు అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పనితీరును ప్రజలకు వివరిస్తున్న మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు . గ్రామ సర్పంచ్ బాజింకల కళ్యాణి. కన్నారావు.మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మదినే వీరభద్రరావు. సూతి ప్రభాకర్ రావు (బాబులు) మందపాటి అల్కారాజు.మరియు గ్రామ తెలుగుదేశం. జనసేన ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## రౌతులపూడి పోలీస్ స్టేషన్ కి స్థలం కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ ని కోరిన ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



కాకినాడజిల్లా కలెక్టర్ సగిలి షణ్మహన్ కు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు రౌతులపూడిలో పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయింపుపై వివరించారు.రౌతులపూడి మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు పై గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. స్థలం గుర్తించి పోలీస్ స్టేషన్ కు కేటాయించే ప్రక్రియ చేపట్టాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ శ్రీనివాసరావుకు కలెక్టర్ సూచించారు.

## ఏజెన్సీలో కార్పొరేట్ కంపెనీ వ్యవసాయాన్ని నిషేధించండి (సి.పి.యం)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గత సంవత్సరం బాండ్ పొగాకు సాగు పేరుతో గుడ్ ఫ్రై పిలిప్స్ అనే కంపెనీ పొగాకు రైతులను నమ్మించి నట్టేట మంచిదని, అనేక షరతుల పేరుతో ఎక్కువ పెట్టుబడి పెట్టించి చివరకు తేమ మరియు రంగు వంకతో రేటులో కోతలు కోసిందని సిపిఎం మండల కమిటీ విమర్శించింది. బుధవారం రేఖపల్లిలోని సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు సోయ%శీ% చినబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎవరిని ఉద్ధరించడానికి ఈ బాండ్ పొగాకు కంపెనీ వస్తుందని అన్నారు. అర్ధ రూపాయి పెట్టుబడి లేకుండా వారికి ఇష్టం వచ్చిన నిబంధనలు పెట్టీ రైతులను ఎక్కువ పెట్టుబడి పెట్టించి చివరకు కంపెనీ వారే కొనేవిధంగా పొగాకును తలలు విరిపించి కంపెనీ యజమానులు వచ్చి మద్దతు ధర నిర్ణయించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఒకే పొలంలో పండించిన పంటకు బెయిల్ కు ఒక్కోరకం ధర నిర్ణయించి రైతులను నట్టేట ముంచేసి నేడు మళ్ళీ బాండ్ మీటింగులు అంటూ బ్యాండ్ వేసేందుకు రెడీ అయ్యారని మండిపడ్డారు. రైతులను ఎంత పొగాకు వేస్తారో బాండ్ ఇవ్వమని అడుగుతున్న కంపెనీ ప్రతినిధులు కంపెనీ వారే ముందు ఎంత రేటుకు పంట కొంటారో చెప్పి రైతులకు బాండ్ రాసివ్వాలని డిమాండ్ చేశారు. కసాకు ( పిలక) తీయడం వల్ల వందలాది మంది కూలీలకు పని కల్పించవచ్చు కానీ కంపెనీ వాళ్ళు పిలక రాకుండా ఉండే రసాయనాలను రైతులతో పిచికారి చేయించి కూలీ పనులు లేకుండా చేస్తున్నారని, ఆ రసాయన మందు వాడడం వల్ల క్యాన్సర్ లాంటి భయంకర రోగాలు వచ్చే అవకాశం ఉందని ఆ మందు వాడడానికి ప్రభుత్వ అనుమతి వీరికి ఉందా ?అని ప్రశ్నించారు. అసలు ఏజెన్సీ ప్రాంతంలో కార్పొరేట్ వ్యవసాయం చేయడానికి అనుమతే లేదని రైతాంగానికి నష్టం వచ్చే కంపెనీ షరతులను ససేమిరా ఒప్పుకోబోమని అన్నారు. గిరిజన చట్టాలకు విరుద్ధంగా రైతులను నష్ట పరిచే కార్పొరేట్ కంపెనీలను ఏజెన్సీలో ప్రాంతంలో కొనసాగనీయం అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం.లక్మి, ఎంపీటీసీ.పూనం ప్రదీప్ కుమార్, సర్పంచులు వెట్టి.లక్ష్మి, మారయ్య, భూబమ్మ, సరోజిని, మండల నాయకులు పోడియం.శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, గుండెపూడి లక్ష్మణ్ రావు, సీరపు తాతబాబు, వడ్లాది రమేష్, కమ్మ చిచ్చు సత్యనారాయణ, పులి బొజ్జి, తుర్రం.బాబూరావు, కారం సత్తిబాబు, కదల కొండా రెడ్డి, సోడి మల్లయ్య, కుంజా కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్తిపాడు నియోజకవర్గంలో కార్మికుల సమ్మె జయప్రదం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గంలో లో విజయవంతంగా జరిగింది .ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్ నంది సెంటర్ మీదుగా పాత తహశీల్దార్ కార్యాలయం వరకుర్యాలీ,ప్రభుత్వం కార్యాలయాల్లో సమ్మె చేయించడం జరిగింది. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి అల్లాడి లక్ష్మి ,ఆశా వర్కర్స్ మండల నాయకురాలు కాకి పార్వతి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు నిట్ల శ్రీను,పంచాయతీ స్వీపర్స్ మండల నాయకుడు పోసపల్లి రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని ,ఏ రంగంలో పనిచేసిన కార్మికునికి కనీస వేత 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపి,నిధులు పెంచాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా వారు అన్నారు రాష్ట్రంలో కనీస వేతన చట్టం 2011లోని నిలుపుదల చేశారని అన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీములకు నిధులు పెంచ్చాలని అన్నారు.పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని అన్నారు.రాష్ట్ర కేబినెట్ చేసిన10గంటలు పని చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తదితరులు డిమాండ్లతో ఈ సమ్మె చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు హేమలత, సత్య,వెంకటలక్ష్మి,వరలక్ష్మి,అనంతరం లక్ష్మీ, లక్ష్మీ,రాజు, పాదాలయ్, తులసి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




మండల కేంద్రమైన ఏలేశ్వరంలో జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సుమారు 400 మందితో భారీ ర్యాలీ సీఐటీయూ మరియు ఏఐసీసీయు ఈ ర్యాలీ నందు వివిధ కార్మిక సంఘాల మరియు ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని స్కీం వర్కర్ లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలని ప్రధానమైన డిమాండ్లతో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పాకలపాటి సోమరాజు, ఏఐసీసీయు రాష్ట్ర నాయకులు ఏగుపటి అర్జున్ రావు మండల నాయకులు గుర్రం వీరబాబు సిఐటియు మండల నాయకులు పిల్ల రాంబాబు ఏలేశ్వరం మండలం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు కే సునీత, ఎన్ అమరావతి నూకరత్నం ఆర్ రత్నకుమారి,ఎం నాగలక్ష్మి మరియు ఏలేశ్వరం నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులు కే రాంబాబు, జి.బి.వీర వెంకన్న ,బి సూరిబాబు, రాధ మరియు ఆశా ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పి నూక రత్నం ,వి కనకదుర్గ, సిహెచ్ కృష్ణవేణి మాధవి సుమలత ,మామిడి శ్రీదేవి జి రాజేశ్వరి ,డి దుర్గా, బిల్డింగ్ వర్క్ యూనియన్ వర్కర్ గుండిబిలి చక్రం, బుడంపత్తి వీరబాబు, తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమమునకు యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ వి సాయిరాం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు అధిక సంఖ్యలో వి వో ఏ లు పాల్గొన్నారు

## వైసిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేసానికి తరలి రండి ఇంచార్జ్ ముద్రగడ గిరి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు హాజరైయ్యారు.ఈనెల 12వ తేదీన కిర్లంపూడి ముద్రగడ నివాసం వద్ద జరగనున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతథులుగా రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజాహాజరవుతారని ముద్రగడ గిరి అన్నారు.ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలో వైసిపి నాయకులందరూ హజరవ్వాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాట్లాడితే అమరావతిలోనే ఉండే చంద్రబాబుకు వినిపించేలా వుండాలని గిరి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు, వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్, గొల్లపల్లి కాశి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,రామిశెట్టి నాని,ప్రత్తిపాడు ఎంపీపీ గొల్ల క్రాంతి సుధాకర్,బెహరా దొరబాబు,సామంతుల సూర్య కుమార్,ఏలేశ్వరం మండల మహిళా అధ్యక్షురాలు బివి దేవి, నీరుకొండ అర్జున,బీశెట్టి ప్రసాద్, గుల్లంపూడి గంగాధర్,తోట గంగాధర్,బంక్ శ్రీను,జువ్విన వీర్రాజు,సఖిరెడ్డి బుజ్జి,గుమ్ములూరి వెంకటరమణ, శేఖర్,సిరిపురం రాజేష్,దత్తి రాజా, పినిశెట్టి ప్రకాష్,పలువురు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,హాజరయ్యారు.

## మా హక్కులు కాపాడే చట్టాలే మాకు ముద్దు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, లేబర్ కోడ్ లు మాకు వద్దు మా హక్కులు కాపాడే చట్టాలే మాకు ముద్దు అంటూ వి ఆర్ పురం మండలంలోని కార్మికులు, రైతులు, ఉపాధి కార్మికులు బుధవారం సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేశారు. ముందుగా రేకపల్లి తహసిల్దార్ కార్యాలయం సమీపం నుంచి కార్మికులంతా పెద్ద ఎత్తున ర్యాలీగా నినాదాలు చేస్తూ రేకపల్లి ప్రధాన కూడలి వద్దకు చేరుకొని మానవహారం చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభలో సున్నం రంగమ్మ అధ్యక్షత వహించగా సిఐటియు నాయకులు పులి సంతోష్ కుమార్, ఎం రాజేశ్వరి వ్యాకాస నాయకులు సోయం చినబాబు, గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్ తదితరులు ప్రసంగించారు. దేశవ్యాప్తంగా కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని, లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. కార్మికులకు అమలు చేయాల్సిన కనీస చట్టాల్ని పటిష్టంగా అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం 26000 ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్%ఁ% హెల్పర్స్, ఆశ వర్కర్స్,మధ్యాహ్న భోజన వర్కర్లు, పాఠశాల శానిటైజర్లు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, రైల్వే వర్కర్లు, వెలుగు వివోఏలు, రైతులు, ఉపాధి కార్మికులు, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు పంకు. సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, వడ్లాది రమేష్, పులి బొజ్జి, గుండెపుడి లక్ష్మణరావు, కమ్మసిచ్చు. సత్యనారాయణ, కారం సత్తిబాబు, గొర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొంతిన సురేష్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని లంపకలోవ సొసైటీ మాజీ చైర్మన్ గొంతిన సురేష్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచన మేరకు టిడిపి నాయకుడు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం జోరుగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు అమరాది వెంకటరావు,క్లస్టర్ ఇంచార్జి కొమ్ముల కన్నబాబు,మిరియాల శ్రీను తదితరులు హాజరై స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం అందచేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సత్యప్రభ సారథ్యంలో మునుపెన్నడు లేనివిధంగా అభివృద్ధి చెందుతుందన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండలం కో ఆప్షన్ సభ్యులు గంటా మహాలక్ష్మిరావు,నాయకులు సిగిరెడ్డి నాగ భూపతిరావు,లింగంపల్లి వెంకటేశ్వరావు,గీసాల రాజబాబు,తొర్ల విజేయంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవంతమైన సార్వత్రిక సమ్మె

ప్రజాభూమి,జగ్గంపేట




కార్మిక, ఉద్యోగ,రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న జాతీయ కార్మిక సంఘాలు పిలుపులో బాగంగా జగ్గంపేటలో జరిగిన సార్వత్రిక సమ్మె విజయవంతంలో భాగస్వామ్యం అయిన ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు,: ఏ ఐ ఎఫ్ టీ యూ జాతీయ నాయకులు వి.చిట్టిబాబు విప్లవ ధన్యవాదాలు తెలిపారు. దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్మిక,కర్షక, ఉద్యోగ,రైతు వ్యతిరేక విధానాలకు మన ఆర్థిక వ్యవస్థ తలకిందులైందని వారు విమర్శించారు. మోదీ ఒక ప్రక్క స్వదేశీ జపం చేస్తూ మరో ప్రక్క దేశంలోని సమస్త రంగాన్ని విదేశీ సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నాడన్నారు. దేశానికి వెన్నెముక లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు, వాడరేవులు, రక్షణ రంగం, ఆయిల్ కంపెనీలు, విమానాశ్రయాలు, రైల్వేలు, మన రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఒక్కొక్కటిగా కార్పొరేట్ల లాభాల దాహాన్ని తీరుస్తున్నాయన్నారు. దేశంలో కార్మిక హక్కులు సౌకర్యాలు చట్టాలు ఒక్కొక్కటిని నిర్వీర్యం చేస్తూ 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చారు. ఈ లేబర్ కోడ్ లు వ్యతిరేకిస్తూ చేస్తున్న దేశ వ్యాప్త బంద్ లో భాగంగా జగ్గంపేటలో జేవియర్ కాంప్లెక్స్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, కాకినాడ రోడ్ లోని కార్పొరేషన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, బంద్ జరిపించినారు.ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు లో రాస్తారోకో నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని,అలాగే మధ్య భారత అడవుల్లో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపి వేసి,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ సిపిఐ ఎం ఎల్‌లిబరేషన్ పార్టీ నాయకులు జె.రాజు,అచ్చరావు పి డి ఎస్ యూ (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు కే.బాబు రావు, సత్యనారాయణ, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకుడు కే రామలింగేశ్వర రావు, పిడిఎస్యు జిల్లా అధ్యక్షురాలు మయూరి, ఎస్ రామిరెడ్డి, డాన్ శీను,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు ఏర్పాటు

ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించేందుకు గుంతకల్లుకు ప్రయాణించే విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బుధవారం టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజులు ప్రారంభించారు. పామిడి మండలంలోని కట్టకిందపల్లి, దిబ్బసానిపల్లి, రామగిరి తండా, రామగిరి తదితర గ్రామాల నుంచి ప్రతిరో జూ గుంతకల్లు పట్టణానికి విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు వస్తున్నారు. అయితే వీరికి సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ ఆయా గ్రామాల నుండి స్కూలుకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలు తెలిసిన వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు, వెంకటశివుడు యాదవ్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు తదితరులకు విన్నవించారు. దీంతో వారు సంబంధిత ఆర్టీసీ అధికారులను సంప్రదించి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక తమ పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారన్నారు. బస్సు సౌకర్యం కోసం గతకొన్ని సంవత్సరాలుగా అనేకమంది ప్రజా ప్రతినిధులందరికీ విన్నవించినప్పటికీ తమ సమస్యకు పరిష్కారం చూప లేకపోయారన్నారు. ఈ సమస్యను టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి ఐటి విభాగం ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:




దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం గుంతకల్లు పట్టణంలో బ్లడ్ బ్యాంకులో వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వంటి పథకాలు పేదల ఆరోగ్యాన్ని, విద్యను మెరుగుపరిచాయన్నారు.రైతులకు రుణ మాఫీ, తాకట్టులో ఉన్న బంగారం మీద రుణాన్ని మాఫీ చేయడం వంటి నిర్ణయాలు ఆయన్ను ప్రజల మనస్సుల్లో అమరుడిగా నిలిపాయని గుర్తుచేశారు. రాయలసీమ రైతుల కోసం హంద్రీనీవా ప్రాజెక్టు సహా అనేక జలయజ్ఞ ప్రాజెక్టులను అభివృద్ధి చేసిన వైయస్సార్, మరణానంతరం కూడా తన పథకాల రూపంలో ప్రజల్లో జీవించి ఉంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఖలీల్, ఐటీ విభాగం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్యాలకు అన్నదాన కమిటీ సభ్యులు 2 లక్షలు అందజేత.

ప్రజా భూమి,లేపాక్షి



పర్యాటక క్షేత్రంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో ధూప, దీప, నైవేద్యాలకు వీరభద్ర దుర్గ అన్నదాన కమిటీ సభ్యులు ఆలయ పాలనాధికారి నరసింహమూర్తికి రెండు లక్షల చెక్కును అందజేశారు. మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వహణకు మూడు లక్షల రూపాయలను అందజేస్తామని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం కరణం రమానందన్ కు అందజేస్తామని పేర్కొన్నారు. అందులో లక్ష రూపాయలు శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూల పల్లకి ఉత్సవానికి అందజేశారు. బుధవారం ధూప,దీప, నైవేద్యాలకు రెండు లక్షల రూపాయలను ఈవో నరసింహమూర్తికి అందజేశారు. భవిష్యత్తులో కూడా దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాలకు సహకారం అందిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు రామాంజనేయులు, రాంప్రసాద్, రవీంద్రనాథ్,మండల ఉపాధ్యక్షులుఆంజనరెడ్డి, వీరన్న, ఆనంద రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీ సమస్యలు పరిష్కరించండ -చైర్మన్ కు విన్నవించిన కాలనీవాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు మోతుకుపల్లి పద్మావతి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలను కోరారు. ఆ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చంద్రమోహన్ నేతృత్వంలో కాలనీవాసులు చైర్మన్, కమిషనర్లను కలిసి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన కమిషనర్, చైర్మన్లు త్వరలోనే ఆ వార్డులో సిమెంట్ రహదారులు, కాలువలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మేరకు నీటి కొళాయిల పైప్ లైన్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం పట్ల కాలనీవాసులు చైర్మన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సూర్యప్రకాష్, మాధవరెడ్డి, బాబిరెడ్డి, బషీర్, సంపత్ కుమార్, భోజిరెడ్డి, తిరుపాల్, రమేష్, ప్రశాంత్, భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు - ముగ్గురి అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. సీఐ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణ పరిధిలోని మేళాపురం క్రాస్ లో దాసరి భరత్ కుమార్ అనే వ్యక్తి నుండి బెంగుళూరు విస్కీ 60 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అదే విధంగా లేపాక్షి మండలంలో గంగప్ప అనే వ్యక్తి ఆరు లీటర్ల కల్తీ కల్లు తయారు చేసి విక్రయిస్తుండగా అతనిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే చంద్ర శేఖర్ అను వ్యక్తి వద్ద 10 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని ముగ్గురుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా కల్తీ కల్లు కలిగి ఉన్నా, విక్రయించినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. అలాగే బెల్టు దుకాణలకు మద్యం సరఫరా చేయరాదని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయాన్ని సందర్శించిన తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్

### చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం స్వామివార్లకు బంగారు ఆభరణాలు అందజేత

ప్రజా భూమి,లేపాక్షి



ప్రపంచ పర్యాటక క్షేత్రాల్లో పేరొందిన లేపాక్షి వీరభద్రాలయాన్ని బుధవారం తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దంపతులు సందర్శించారు. ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమా నందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వామి అభిషేక అర్చనల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు స్వామివార్లను వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు.దుర్గాదేవికి కుంకుమార్చన నిర్వహించారు . అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో సజ్జనార్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామికి బంగారు మీసాలు, బంగారు విభూతి బొట్టును, దుర్గా దేవికి మాంగల్యం , ముక్కుపుడకలను ఆలయ చైర్మన్ రమా నందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తికి అందజేశారు. అనంతరం చైర్మన్ ఆలయ మర్యాదలతో సజ్జనార్ దంపతులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మెగా వేడుక.. విద్యావేదిక - నేడు పిటిఎం సమావేశం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:




ప్రభుత్వ పాఠశాలలతో పాటు కళాశాలలో చదివే విద్యార్థుల సమగ్రాభివృ అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చదువుతోపాటు క్రమశిక్షణతో మెలగడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం అవసరమని భావిస్తోంది. తరగతి గదిలో గురువులు విద్యార్థులను పర్యవేక్షించిన మిగిలిన సమయంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళిక రూపొందించింది. ఈ క్రమంలో గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను (పేటీఎం) చేపట్టింది. ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీ గురువారం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఈ ఏడాది కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో గుంతకల్లు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద వేడుకగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం, ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత సీట్ల కేటాయింపు అంశాలపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులకు సంబంధించిన హెూలిస్టిక్ ప్రగతికార్డులు తయారుచేసి తల్లిదండ్రులకు అందజేస్తారు రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం గురించి వివరించి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన బుక్ లెట్ లు పంపిణీ చేస్తారు.

**విజయవంతంగా నిర్వహిస్తాం:** గుంతకల్లు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 93 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని మండల విద్యాధికారి -1 మస్తాన్ తెలిపారు. సమావేశాల నిర్వహణకు పాఠశాలలకు ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## లేబర్ కోడ్స్ ని రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించండి

### సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య, సిపిఎం జిల్లా అధ్యక్షులు సూరి

ప్రజాభూమి, పుట్లూరు.




లేబర్ కోడ్స్ ని రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని పుట్లూర మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోస్ట్ ఆఫీస్, బ్యాంకుల వద్ద బికెఎంయు , సి ఐ టి యు సి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగినది.సిపిఐ పార్టీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి పెద్దయ్య, సిపిఎం,పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,సూరి మాట్లాడుతూ ! కేంద్ర కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జులై 9 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టడం జరుగుతున్నది.కేంద్రంలో బిజెపి పార్టీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ ఏజెండాను నిర్దాక్షిణ్యంగా అమలు చేయడంజరుగుతున్నారు. ఈ సంవత్సరంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని ప్రయత్నించారు. తద్వారా కార్మిక ఉద్యమ కారులు పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నీటి ని రద్దు చేయాలని భావించారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులను, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటిని భూస్థాపితం చేయ సంకల్పించారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలనుకున్నారు. నాలుగు కార్మిక కోడల్ని ప్రాథమిక హక్కులన్నిటికీ సవాల్ గా మారి ఉన్నది. కార్మిక కోడ్లు అమలులోకి వస్తే 8 గం “ల పని దినం కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంగం పెట్టుకొనుటకు హక్కు, సంఘాలు రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు సమిష్టి బేరసారల హక్కు, సమ్మె హక్కు ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయి.మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, గ్రామ సచివాలయాలు, తపాలా కార్యాలయం, విద్యాలయాలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం, అనుబంధ సంఘమైన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, ఓబుళపతి, ఓబులేసు, పెద్దయ్య, దేవరాజ్, దావీద్, భాస్కర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాసులు, కుళశేఖర్, నారాయణ, రాజశేఖర్, లక్ష్మన్న,లింగాల ఓబులేసు, ఈశ్వరయ్య, శివ, శేఖర, పెద్దన్న, బాలప్ప, చిన్నర%శీ%గడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయొద్దు..!- గుంతకల్లు డిఎస్పి ఆమదాల శ్రీనివాస్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



దళిత వర్గాల ప్రయోజనం కోసం రూపొందించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా దానికి సార్థకత చేకూరేలా చూడాలని గుంతకల్లు డిఎస్పి ఆముదాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గుంతకల్లు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఆముదాల శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు తమ స్వార్థం కోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని వినియోగిస్తున్నాడం వల్ల అమాయకుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి నుండి వాస్తవ బాధితులకు న్యాయం చేస్తూ వారికి పరిహారం అందేలా కృషి చేస్తూ అనవసర తప్పుడు కేసులు నమోదు కానివ్వకుండా అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎస్సీ ఎస్టీ విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జనవిజ్ఞాన వేదిక డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్. సాకే గోవిందు, కావలి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు

### బంగారుపాళ్యం ఘటనపై అనంత వెంకటరామిరెడ్డి స్పందన

ప్రజాభూమి, అనంతపురము




రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కష్టాలు తెలుసుకునేందుకు బుధవారం బంగారుపాళ్యం మార్కెట్‌కు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లిన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌కు ఉన్న బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ధాన్యం రైతులు, పొగాకు రైతులు, మిర్చి రైతులు.. తాజాగా మామిడి రైతులు గిట్టుబాటు ధరలేక అల్లాడిపోతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో మామిడి రైతులతో మాట్లాడేందుకు వైఎస్ జగన్ బంగారుపాళ్యంకు వెళ్తే వైసీపీ కార్యకర్తలు, రైతుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. లాఠీచార్జ్‌ను ఖండిస్తున్నామని తెలిపారు. పక్కా ప్లాన్‌తోనే ప్రభుత్వం, పోలీసులు జగన్ పర్యటనల్లో వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ వస్తున్నారని తెలియగానే రైతులు, వైసీపీ నాయకులను బెదిరించారని.. నోటీసులు జారీ చేశారని తెలిపారు. సాక్షాత్తూ ఎస్పీ స్థాయిలో ఉన్న వ్యక్తి జగన్‌ను కలిస్తే రౌడీషీట్లు తెరుస్తామంటూ బెదిరించడం చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. వైఎస్ జగన్ ప్రజల్లోకి రాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కావాలని వివాదాలు సృష్టిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎవరూ ప్రశ్నించకూడదన్న ధోరణలో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎంత మందిపై కేసులు పెట్టినా ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## మాట తప్పి ఎన్నికల్లో ఎలా పోటీ చేశావ్?

### డంపింగ్ యార్డ్ తరలించపోతే ఎన్నికల్లో పోటీ చేయనన్నావ్ కదా! మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్న

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



అనంత నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన అనంత వెంకట్రామిరెడ్డీ.. మరి గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. అర్బన్ నియోజకవర్గంలోని నారాయణపురం పంచాయతీలో బుధవారం ఎమ్మెల్యే “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. గత ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి “ఈసారి డంపింగ్ యార్డ్ తరలించకపోతే.. ఎన్నికల్లో పోటీ చేయనని” సవాల్ చేశారని గుర్తు చేస్తూ, మాట తప్పి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేశారని ప్రశ్నించారు. అంత పెద్ద మనిషి మాట ఇచ్చి తప్పారని విమర్శించారు. మేము మాట ఇచ్చిన ప్రకారం అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో తరలిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రూ.750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, రూ.80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. నారాయణపురం పంచాయతీలోని ఈ ఏడాదిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. రూ.6 కోట్లతో ఇప్పటికే సిసి రోడ్లు వేశామని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మరో రూ .2కోట్ల పనులు చేపట్టినట్లు వివరించారు. నారాయణపురం పంచాయతీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసినట్లు చెప్పారు. అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పదేళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని.. ఏపీ నెంబర్ వన్ గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అది చేసి చూపిస్తారనిఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, తెలుగు యువత నాయకులు, టిడిపి నాయకులు, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు కృషి చేయాలి

### స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



విద్యార్థులలో నిద్రాణమైన సృజనాత్మక శక్తిని వెలికితీయడంలో సరస్వతి విద్యాపీఠం మరింత కృషి చేయవలసింది ఉందని రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు ప్రొద్దుటూరు లోని సరస్వతి విద్యా మందిర్లో బుధవారం ఉదయం జరిగిన పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో విద్యార్థులకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిటీ తీర్మానించింది యనమల లక్ష్మి రెడ్డి సందు శివ నారాయణ తుకారాం బాల నరసింహులు నడిగడ్డ సుధాకర్ సంజీవయ్య పాల్గొన్నారు.

## సుగవాసి బాలసుబ్రహ్మణ్యంని మర్యాదపూర్వకంగా కలిసిన రంగసముద్రం వైయస్సార్ సిపి బలిజ సేవాసమితి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఇంకా నాలుగు సంవత్సరాలు అధికారం ఉన్నా కూడా తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన సీనియర్ రాజకీయ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యంని పోరుమామిళ్ల ప్రముఖ వైద్యులు డాక్టర్ శెట్టెం కళ్యాణ్ చక్రవర్తి, రంగవసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ఆధ్వర్యంలో రంగసముద్రం వైయస్సార్ సిపి బలిజ సేవా సమితి సభ్యులు రుద్రవరం నాగేంద్రప్రసాద్, రుద్రవరం వెంకట్ నాయుడు, శిగ ఓబయ్య, ఆకుల హరిప్రసాద్, ఎగ్గోలు లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి వైఎస్ఆర్సిపి పార్టీలోకి విచ్చేసినందుకు మెమొంటోతో శాలువాతో సత్కరిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత దూరం నుండి వచ్చి తనకు అభినందనలు తెలియజేస్తున్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, బైరెడ్డి జగదీశ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, సూర ప్రసాద్, పటాన్ భాష పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలకు ముస్తాబైన సాయిబాబా ఆలయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణ మి వేడుకలకు సర్వం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య, ఆలయ ప్రధాన అర్చ కులు మురళి స్వామిలు పేర్కొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవ తేదీ గురు పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పూజ కైంకర్యాలు ప్రత్యేక అలంకారాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పల్లకి సేవ, భజన కార్యక్రమం,అన్నదాన కార్యక్రమాలను అత్యంత శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. సాయంత్రం స్వామివారి బ్రహ్మోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ గురు పౌర్ణమి వేడుకల లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు.

## తల్లిదండ్రులతో ముచ్చట కార్యక్రమానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఆహ్వానం

ప్రజాభూమి, పులివెందుల



బడివైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట, మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ సహకారం ఎంతో అవసరం, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం గురువారం జరుగునున్న సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకు ల పాఠశాలలో గురువారం జరగబోయే తల్లిదండ్రు ల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు తప్పకుండా హాజరవుతారని వారికి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ వేడుకల్లో పాల్గొని పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని జెండమాను వీధిలో ఘనంగా పీర్ల పండగ మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈపీర్ల పండుగకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెండమను వీధి ముస్లిం సోదర , సోదరీమణులు ఆయనను ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ పద్ధతులలో మసీదులో మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జెండమను వీధిలోనీ ప్రజలందరికీ మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందుగా ఆయనను జెండా మాను వీధి ముస్లిం సోదరులు దుశ్శాలవాల తో,పూలహారంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే పండగే పీర్ల పండగ అన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి,జ్ఞానేశ్వర్ నాయుడు, బాబు, గంగిరెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో నేడు గురుపౌర్ణమి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ షిర్డీసాయి బాబా ఆలయంలో నేడు గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ షిర్డీసాయి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఉత్సవం నిర్వహించబడును. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ నేతృత్వంలో అభిషేకం, హారతి, ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంతో పాటు తదితర విశేష పూజలు నిర్వహించబడును. కావున భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు 12గంటలకు అన్నదానం కలదు. అలాగే ఆలయ ప్రాంగణంలో రాత్రి 7 గంటలకు స్వామివారి పల్లకీ సేవ కలదు.

## నల్ల లేబర్ కోడ్ లను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలి

**కాంట్రాక్ట్ కార్మికులకు స్కీం వర్కులను వెంటనే రెగ్యులర్ చేయాలి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్**

ప్రజాభూమి పోరుమామిళ్ల :





పోరుమామిళ్లలోని గవర్నమెంట్ హాస్పిటల్ నుండి సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్నటు వంటి కార్మిక కరపుర రైతాంగ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ గవర్నమెంట్ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్ స్ గవర్నమెంట్ హాస్పిటల్ సెక్యూరిటీ గార్డ్ యుటిఎఫ్ టీచర్స్, ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కార్మికులు తోపుడు బండి కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పురవీధులమీదుగా ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ ముందు వెళ్లి ధర్నా చేసి డిప్యూటీ ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను దుర్మార్గంగా రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా మార్పు చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను స్కీమ్ వర్కులను అన్ని ప్రభుత్వ రంగంలో పనిచేసేటి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి నాలుగు నల్ల లేబర్ కోడ్ చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గమన్నారు ఉపాధిని అవుట్ సోర్సింగ్ చేయడం రకరకాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు అని వారన్నారు అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని వారన్నారు పెన్షన్ కనీసం 9 వేల రూపాయలు చెల్లించాలని వారు అన్నారు వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని వారు అన్నారు ఈసందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి కుర్రాచెన్నయ్య మాట్లాడుతూ...20 20 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించి కాలనీ వారన్నారు భవన నిర్మాణ కార్మికులకు స్కీం వర్కులను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని కార్మికులందరికీ కార్మిక సంక్షేమం ఉపయోగించి ఆరోగ్య భీమా ప్రసూతి ప్రయోజనాల వంటి సహాయ చర్యలు అందించాలని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు మొండివైకిరి మాని కార్మికుల పక్షాన నిలబడి కనీస వేతనాలు తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వాలు గాలికి కొట్టుకొని పోతాయనిలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి మేటి సంఘం నాయకురాలు గౌసియాభేగం యుటిఫ్ జిల్లా కార్యదర్శికుర్రా చెన్నయ్య పోరుమామిళ్ల అంగన్వాడి మండల సెక్టార్ లీడర్లు దస్తగిరమ్మ జ్యోతిమ్మ ,రేణుక దేవి, విజయమ్మ, హాస్పిటల్ కార్మికులు బాలమేరిధనమ్మ జ్యోతి విజయ మరియమ్మ సుబ్బమ్మ అజాద్ రవి ఆటోడ్రైవర్ నాయకులు చిన్నియ్య షరీఫ్ గుండాలు శ్రీను వాసులు భవన నిర్మాణం కార్మికులు వలి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గవర్నమెంట్ హాస్పిటల్ శానిటేషన్ సెక్యూరిటీ వర్కర్స్ ఆటో భవన నిర్మాణం ఉపాధి తోపుటి బండి కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనులు కల్పించాలి

**కేంద్రం 10 గంటల పని జీవోను వెనక్కి తీసుకోవాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కే నర్సయ్య**

ప్రజాభూమి ఒంటిమిట్ట



మండల కేంద్రంలో జులై 9 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఉదయం ఒంటిమిట్ట మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కే నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనులు కల్పించాలి నేటి ధరలు కనుగొనంగా 600 రూపాయలు కూలి ఇవ్వాలన్నారు ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని స్కీం వర్కర్లలు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం 104 108 ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు 10 గంటల పాటు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు మే డే ఒక చారిత్రాత్మకమైన దినాన్ని కూడా పరిగణలో తీసుకోకపోవడం దుర దృష్టకరమన్నారు రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని కోరారు అనంతరం స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె నరసయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు జయలక్షుమ్మ, శకుంతల, మల్లేశ్వరి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఎస్ నరసింహులు, వెంకటేష్, సాంబయ్య, రైతు సంఘం, పుల్లయ్య వెంకటసుబ్బయ్య అంగన్వాడి కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## విద్యార్థుల జీవితాలను నాశనం చేసినది మాజీ ముఖ్యమంత్రే

**బామ్మర్ది సురేంద్రనాథ్ రెడ్డికళ్ళల్లో ఆనందం చూసేందుకే ఆర్కిటెక్చర్ కాలేజీకి అనుమతులు ఇచ్చింది జగనే**

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తారని నమ్మకంతో విద్యార్థులను కాలేజీలో చేర్పిస్తే వారి భవిష్యత్తును రోడ్డుపాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాస ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2020..21లో కడపలో వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని స్థాపించడం జరిగిందన్నారు. ఆ యూనివర్సిటీ కి సొంత బిల్డింగులు గాని లెక్చరర్లు గాని ఇంతవరకు లేరన్నారు. అంత ప్రైవేటు ఉద్యోగులే అందులో పని చేస్తున్నారన్నారు. ఈ యూనివర్సిటీ కి ఎలాంటి అనుమతులు లేకుండా నడపడంతో విద్యార్థులు రోడ్డున పడ్డారన్నారు. 2020 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడపలోఆర్కిటెక్చర్, ఫైనాన్స్ ఆర్ట్స్ యూనివర్సి టీని నిర్మించారన్నారు. ఎవరైనా ఏదైనా ఒక సంస్థను స్థాపించేటప్పుడు యూనివర్సిటీ ప్రారం భించేటప్పుడు ఎవరితో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందో వారితో అనుమతులు అన్ని తీసుకున్నాక తర్వాతనే సంబంధిత కళాశాల కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రైవేటు గాని ప్రభుత్వం గాని పాఠశాల పెట్టాలంటే జిల్లా విద్యా శాఖ అధికారి అనుమతి అవసరమన్నారు. కడపలో వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైనాన్స్ ఆర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనుకున్నప్పుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మాజీ ముఖ్యమంత్రి బామ్మర్ది సురేంద్రనాథ్ రెడ్డి కళ్ళల్లో ఆనందం చూడాలని కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఏదైనా యూనివర్సిటీలో నిర్మించాలంటే కేంద్ర ప్రభుత్వ సంస్థ నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మెడికల్ కాలేజీ ప్రారంభించాలంటే నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులు ఉంటేనే కాలేజీ ప్రారంభమవుతుంది దాంట్లో సీట్లు భర్తీ చేస్తారన్నారు. వైయస్సార్ ఆర్కిటెక్చర్ కాలేజీకి ఎలాంటి అనుమ తులు తీసుకోకుండా తాత్కాలిక సిబ్బందితో నడుపుతున్నారన్నారు. కేవలం తన బామ్మర్ది సురేంద్ర నాథ్ రెడ్డి మాత్రమే రిజిస్టర్ గా గవర్న మెంట్ ఎంప్లాయ్ కింద ఉన్నారన్నారు. ప్రిన్సిపాల్ గాని లెక్చరర్లు గాని తాత్కాలిక పద్ధతిలో తీసుకొని నియమించడం జరిగిందన్నారు. 2020, 21, 22 , 23 సంవత్సరాలలో వందలాదిమంది విద్యార్థులు ఆ కాలేజీలలో చేరడం జరిగిందన్నారు. ఈ మూడు సంవత్సరాలలో ఉన్న విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది అన్నారు. సి ఓ ఏ అనుమతి తీసుకోనందున 2020లో చేరిన వారు 2025లో బయటకు వెళ్లిపోవడం జరుగుతుందన్నా రు. వారికి ఎవరు సర్టిఫికేట్ చేయాలన్నది ఇంత వరకు అర్థం కాలేదన్నారు. ఆ యూనివర్సిటీ వారు సర్టిఫికెట్ ఇస్తే భారతదేశంలో ఎక్కడ ఉద్యోగం రాదన్నారు. పులివెందులలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల గురించి పట్టించుకోలేదని వారి జీవితం నాశనం అవుతుందనే అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. మూడు సంవత్సరాలకు సంబంధిం చిన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నాడానికి కారణం వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిలు అన్నారు. ఎన్నో సందర్భాలలో ఢిల్లీకి వెళ్లారు ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి అనుమతి ఇవ్వమని ఏరోజైనా అడిగారా అని ఆయన ప్రశ్నించారు. సి ఓ ఏ కి ఏ రోజైనా మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక లెటర్ అయినా పెట్టారని ఆయన అడిగారు. కడపలో ఆర్కిటెక్చర్ కాలేజీ కి సంబంధించిన మూడు సంవత్సరాలకు సంబంధించిన విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని కలపడంతో, జులై 1 2 తేదీలలో ఇన్స్పెక్షన్ జరపడం జరిగిందన్నారు. ఇన్స్పెక్షన్ అనంతరం 26వ తేదీన నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి పక్కా భవనాలు లేవు, ఏ ఒక్కరూ శాశ్వతం ఉద్యోగులు లేరు అంత కాంట్రాక్ట్ బేసి కిందనే ఉన్నారని ఇట్ల యూనివర్సిటీకి అనుమతి ఇవ్వలేమని రాయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని దీనిపైన మేం ఖండిస్తున్నామన్నారు. ఆర్కిటెక్చర్ విద్యార్థిని విద్యార్థులకు తొందర్లోనే కూటమి ప్రభుత్వంతో న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరు ఆందోళన చెందొద్దని మీరు చేస్తున్న సమ్మెలు విడనాడి పాఠాలు నేర్చుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు పార్టీలతో సంబంధం లేదని ఏ ప్రభుత్వంలో నైనా విద్యాసంస్థలను అభివృద్ధి చేయడం, సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారి సుదీర్ఘ భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్, రమణారెడ్డి, డివి సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం ఎఫ్ బి వై గురించి రైతులకు అవగాహన

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగా పురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం (పి ఎం ఎఫ్ బి వై) గురించి బుధవారంమండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా రైతులకు ధీమా అని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి(నోటిఫైడ్) పొందిన పంటలకు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులను ఆయన కోరారు. 1. దిగుబడి ఆధారిత బీమా పథకం (పి ఎం ఎఫ్ బి వై) 2. వాతావరణ ఆధారిత బీమా పథకము (ఆర్ డబ్ల్యూ బి సి ఐ ఎస్) దిగుబడి ఆధారిత బీమా పథకం కింద కేటాయించిన పంటలు వరి,జొన్న, కంది, మినుము, పసుపు, ఉల్లి పంటలకు జులై 31 తేదీ లోపల పంటల బీమా ప్రీమియం డబ్బులు చెల్లించాలన్నారు. వరికి ఎకరానికి రూ 84, జొన్నకు రూ38, కందికి రూ36, మినుముకు రూ 38, ఉల్లికి రూ90, పసుపు కు రూ 180 ప్రీమియం అమౌంటును రైతులు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వాతావరణ ఆధారిత భీమా పథకం కింద కేటాయించిన పంటలు వేరుశనగ, పత్తి, అరటి, టమోటా, చీని,నిమ్మ పంటలకు కూడా జూలై 31 వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వేరుశనగకు ఎకరానికి 560 రూ, ప్రత్తికి ఎకరానికి 2000 రూ, అరటి కి ఎకరానికి 3025 రూ, చీని,నిమ్మకు ఎకరానికి 2750 రూ లను రైతులు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుమీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు . అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో అక్కడ పంటలకు సత్తువ కోసం ఘనజీవామృతం తయారీ డెమో చేయించారు. 100 కేజీల పేడ లో రెండు కిలోల నల్ల బెల్లం, రెండు కిలోల పప్పు దినుసులు పిండి, గుప్పెడు పుట్ట మట్టి లేదా గట్టు మట్టి తగినంత మూత్రం కలిపి నీడను వారం రోజులు ఆరబెట్టాలన్నారు. ఇది 6 నెలలు నిలువ ఉంటాది అని తెలిపారు. ఏ పంటకైనా పంట పెట్టే ముందు పెట్టిన తర్వాత మొక్కలు భూమి సారవం తం పెరిగి మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం.మన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా గురువారం ఉదయం 9 గంటల నుండి. జరుగనున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశమునకు. మిమ్మల్ని సాదరంగా. ఆహ్వానిస్తున్నాము... మీరు.. మేము.. మనం.. అందరం.. కలిసి మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం..అత్యంత ప్రాధాన్యత గల విలువైన ఈ సమావేశం..మన పిల్లల విద్యాజీవితంలో ఒక గొప్ప మలుపు..ఈ బృహత్ కార్యక్రమంలో తమ భాగస్వామ్యం అత్యంత ప్రాధాన్యత అంశం..కావున తమ అమూల్యమైన సమయాన్ని.. ఈ ఆత్మీయ సమావేశమునకు హాజరు కావాలని కోరారు

## వరదా రెడ్డి పార్టీవ దేహానికి నివాళి అర్పించిన తుడా చైర్మన్..

ప్రజా భూమి, తిరుపతి



తుడాలో సూపరిటెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన తిరుపతి కి చెందిన వరదారెడ్డి వైకుంఠ ప్రాప్తి పొందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వరదారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరదారెడ్డి తుడా అభివృద్ధికి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పంట సాగు గురించి పలు సూచనలు

- మండల.వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని కోలభీముని పాడు, జమ్మనపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో బుజ్జి బాయ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి గ్రీవెన్స్ ఇచ్చేందుకు ఈనెల 13వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా రైతులు సాగు చేసేటువంటి పంటల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించడం జరిగింది. వ్యవసాయపరంగా ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామాలలో ఉన్నటువంటి రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించవలెను అని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు అనగా జనుము, జిలుగలు, పిల్లి పెసర వంటివి సాగు చేయడం వలననేలసారానికి ,స్వభావానికి ,పంట దిగుబడికి ఎంతో మేలు చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులు వేసినటువంటి పంటను బట్టి సంబంధిత పత్రాలతో సిఎస్సి కేంద్రాలలో పంటల బీమా పథకం కింద పేరు నమోదు చేయించుకోవాలని అని రైతు సోదరులకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ గ్రామ సర్పంచులు, వి ఏ ఏ గణేష్ సాగర్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## బిగ్, జనతా క్యాంటిన్ లలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి : టిటిడి ఈవో జె. శ్యామలరావు.

ప్రజా భూమి, తిరుపతి



తిరుమలలో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు బిగ్, జనతా క్యాంటిన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు కోరారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గుర్తింపు ఉన్న హోటళ్ల నిర్వాహకులతో బుధవారం టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మ్మాట్లాడుతూ, శ్రీవారి దర్శనం కోసం ప్రపంచ వ్యాప్తంగా భక్తులు వస్తుంటారని, వారికి సేవా దృక్పథంతో నాణ్యమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రత, లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరలకు అందించాలన్నారు. తిరుమలలో బిగ్, జనతా క్యాంటిన్ల నిర్వహణ కోసం గత నెల 23వ తేదీ నోటిఫిషన్ జారీ చేశారు. సదరు ఈవోఐ సంబంధించిన సందేహాలపై గుర్తింపు ఉన్న హోటళ్ల నిర్వాహకులు తమ ఆసక్తిని వ్యక్తం చేసేందుకు ప్రీ బిడ్ మీటింగ్ ను టిటిడి ఈవో జె. శ్యామల రావు, టిటిడి అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి నిర్వహించారు. తిరుమలలో బిగ్, జనతా హోటళ్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత పాటించాలని, లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరల ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని వారిని ఈవో, అదనపు ఈవో కోరారు. నిర్ధారించిన నియమాలకు లోబడి బిగ్, జనతా క్యాంటిన్ లో కేటాయింపు ఉంటుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో బిగ్, జనతా హోటళ్ల నిర్వహణలో టెండర్ ప్రాసెస్ మరియు తదితర నియమ నిబంధనలను గుర్తింపు, ఆసక్తి ఉన్న హోటళ్ల నిర్వాహకులు నివృత్తి చేసుకున్నారు. హోటళ్ల నిర్వాహకులు పలు సందేహాలు వ్యక్తం చేయగా వాటిని టిటిడీ ఈవో, అదనపు ఈవో నివృత్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎఫ్.ఏ.ఓ రవి ప్రసాదు, తిరుమల ఎస్టేట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఆసక్తి , గుర్తింపు ఉన్న పలు హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే- రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి

- ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు

- కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



నవ్యాంధ్ర రూపకర్త, విజనరీ సిఎం చంద్రబాబు తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఇమామ్ నగర్ తదితర ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గడిచిన ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామి రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, నాగభూషణం, షరీఫ్, ఇలియాస్, యాసిన్, రాహుల్, శివ, ఆంజనేయులు, వెంకటేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి నిర్మాణ స్ఫూర్తితో తుడా ను అభివృద్ధి చేస్తున్నాం.

**తుడా పరిధిలో ప్రతి గ్రామానికి రోడ్లు, త్రాగునిరు, డ్రైన్స్ అందిస్తాం**

**తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

ప్రజా భూమి ,తిరుపతి






రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబులు అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి శ్రమలో భాగం పంచుకోవాలన్న సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి తుడా పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తుడా పరిధిలో లేవుట్ అప్రూవల్, భవన నిర్మాణాల అనుమతులు, అమలు తదితర అంశాల పై గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర చరిత్రలో మొదటిసారి 4 మున్సిపాలిటీలు, 9 నియోజకవర్గాలు, 39 మండలాల ఎంపిడిఓలు , 1100 పైగా గ్రామపంచాయతీల కార్యదర్శులకు అవగాహన సదస్సు బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, జిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సురేష్ నాయుడు, మున్సిపల్ డిప్యూటీ సిటీ ప్లానర్ మహబూబ్ ఖాన్,తుడా సెక్రటరీ శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుడా సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవీ కుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీ పరిధిలో కార్యదర్శులు అక్రమ లేఅవుట్లు ఎలా గుర్తించాలి, ఎలా అనుమతులు ఇవ్వాలి. భవన నిర్మాణాల అనుమతులు తదితర అంశాలను కులం కుశంగా వివరించారు. అదేవిధంగా పంచాయితీ కార్యదర్శుల అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి నగరానికి శ్రీవారి దర్శనర్థం ప్రతిరోజూ లక్షలాదిమంది ప్రజలు వస్తున్నారని వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని సంతోషంగా తిరిగి వెళ్ళేవిధంగా అన్ని సౌకర్యాలు తుడా కల్పిస్తుందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం సరవెగంగా జరుగుతోంది దానిని స్ఫూర్తిగా తీసుకోని తుడా పరిధిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , మంత్రి లోకేష్ కష్టపడుతున్నారని వారి కష్టంలో భాగం కావాలన్న సంకల్పంతో తుడా అభివృద్ధికి కష్టపడుతున్నామన్నారు. పంచాయితీ కార్యదర్శులు లేవుట్, భవన నిర్మాణాల అనుమతులు వాటి అమలు, తుడా నియమ నిబంధనలు తెలుసుకొని తుడా అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. గ్రామపంచాయతీలు, మండలాలు,జిల్లాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని వారి హోదాకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకుం టామన్నారు.తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ జీవోలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని అమలు చేయాలని కోరారు. తుడా కు అదే విధంగా పంచాయతీ కార్యదర్శుల మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్ ను పూరిస్తామని చెప్పారు. తుడా భివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని కోరారు.

## సబ్ జైలు.ను తనిఖీ చేసిన అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణం లోని సబ్ జైలును అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ యం. బాలాజీ తనిఖీ చేశారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి విచారణ ఖైదీలను మరియు కేసులలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను, వారి కేసుల వివరములను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. తరువాత జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మానవ జన్మ ను మంచిని,చెడును గ్రహించే విచక్షణ జ్ఞానం మనుషులు కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మధ్య స త్స0బంధాలు ఉండాలని, అవి కొరవడిన నాడు మానవ సంబంధాలు మరియు కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు సమాజంలో శాంతి ఉండదన్నారు .మనుషులు ఆవేశంతో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి, నిగ్రహం నశించి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా కుటుంబ సభ్యులను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు చట్టాలను అతిక్రమించకూడదన్నారు. మత్తు పదార్థాలను వాడిన యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసుకోవడమే కాక కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని, ఇంద్రియ నిగ్రహం లేక నేరాలకు పాల్పడుతున్నారన్నారని, చేసిన తప్పులకు పశ్చాతాపం చెంది ,చెడు అలవాట్లను వీడి పటిష్టమైన కుటుంబవ్యవస్థను ఏర్పరచుకోవాలన్నారు. బెయిలు ,అరెస్టు ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాలను,వారికి అందుతున్న ఆహారము పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నందు సబ్ జైల్ సూపరెండేంట్ ,కోర్ట్ ,జైలు సిబ్బంది. పాల్గొన్నారు.

## పెద్దరంగాపురంలో ఘనంగా మస్తాన్ స్వామి గ్రామోత్సవం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపల్ పరిధిలోని పెద్దరంగాపు రం నందు గ్రామస్థులు ఘనంగా మస్తాన్ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకుని గ్రామంలో మంగళవారం రాత్రి ప్రత్యేక అలంకరణ చేసి మస్తాన్ స్వామిని దప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వచ్చి పీర్ల చావిడి నందు స్వామి వారు కొలువు తీర్చారు. బుధవారం నుంచి చావిడి వద్దకు గ్రామస్తులు పానకాల తీసుకొని వచ్చి ముజావరుచే చెక్కర చదివింపులు చేశారు. అనంతరం సాయంత్రం మస్తాన్ స్వామిని గ్రామస్థులు అగ్నిగుండం నందు ప్రవేశించి గ్రామోత్సవంగా తరలివెళ్లారు. స్వామి వారిని ఎత్తుకొనేందుకు గ్రామస్థులు పోటీపడ్డారు. దప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేసుకుంటూ మస్తాన్ స్వామి గ్రామంలోని ఇంటింటి వద్దకు తరలి వెళ్లారు.ప్రతి ఒక్కరు స్వామి వారికి చెక్కర చదివిం పులు ఇచ్చి మ్రొక్కులు మొక్కుకున్నారు. ఊరేగిం పు సందర్భంగా స్వామి వారిని పూల దండలతో ప్రత్యేకంగా అలకరించారు. పీర్ల పండుగ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా పోలీస్ లు భద్రతా చర్యలు చేపట్టారు.చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి స్వామి వారికి మ్రొక్కులు మొక్కుకున్నారు. ఈ పండుగను గ్రామస్థులు కులమత,వర్గ బేధాలు లేకుండా అందరూ కలసి కట్టుగా ఈ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

## టిడిపి తోనే అన్ని వర్గాల సంక్షేమం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డు లోని శ్రీకంఠపురంలో నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ దుర్గా మంజుల నవీన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, అన్నా క్యాంటీన్లు అమలు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిం చారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దుర్గా నవీన్, సీనియర్ నాయకులు వడ్డే ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లింగప్ప, సునీల్, దుర్గా నాని, బూత్ ఇంచార్జ్ శివ, గోవింద, మల్లికార్జున, సికిందర్, అశోక్, రఫిక్, భాష, అబ్దుల్, ఫైరోజ్, మహేష్, వెంకటేష్, షాకీర్, సురేంద్ర, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మలగూరులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలగూరు పంచాయతీలో బుధవారం 'సుపరిపాలన లో తొలి అడుగు' కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు హెచ్ఎన్ రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. పార్టీ మండల అధ్యక్షులు రాము మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు పావులూరి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్ కుమార్, శంకర్, రషీద్, బాబు రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామకృష్ణ, చిన్న నరసింహులు, నరసింహాప్ప, రామచంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహులు , సూరి, చిన్నారెడ్డి, నరసింహులు, సర్పంచ్ లు మంజు, చిక్కిరప్ప, హనుమంతు, రామకృష్ణ రెడ్డి, అంజి, ఆంజనేయులు, ప్రకాష్, మదన్ గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి,పాపన్న, బాబు, నారాయణప్ప, రామకృష్ణ, అశ్వత, సత్య నారాయణ రెడ్డి, జయరాం రెడ్డి, సాయి, గోపాల్ రెడ్డి, ప్రకాష్, మలగూరు పంచాయతీ బూత్ కన్వీనర్లు మూర్తి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సబ్ జూనియర్స్ ఫుట్ బాల్ జట్టుకు ఏడుగురు ఎంపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం యునైటెడ్ ఫుట్ బాల్ క్లబ్ కు చెందిన ఏడుగురు క్రీడాకారులు శ్రీ సత్య సాయి జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ జట్టు కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హిందూపురం యునైటెడ్ ఫుట్ బాల్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శేఖర్, ప్రోగ్రామ్ డైరెక్టర్ మహమ్మద్ సలీమ్ హర్షం వ్యక్తం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శేఖర్ మాట్లాడుతూ, ఎంపికైన క్రీడాకారులు మదనపల్లి లో ఈ నెల 11వ తేదీన జరిగే జోనల్ స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరించి జిల్లా, క్లబ్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.గత సంవత్సరం ఇదే కేటగిరి లో జీవీ వైద్విత హరిణీ హిందూపురం యునైటెడ్ ఫుట్ బాల్ క్లబ్ నుండిఆంధ్ర రాష్ట్రా జట్టు కి ప్రాతినిధ్య వహించిందని ఆయన క్రీడాకారులకు గుర్తు చేశారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతోపాటు కోచ్ వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677